www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 39 మంగళవారం, జూన్ 23, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌తో
# సీఎం భేటీ

- కిషన్ రెడ్డితో కలసి వెళ్లిన రేవంత్
- మెట్రో రెండోదశ విస్తరణ తదితర ప్రాజెక్టులపై చర్చ



**న్యూఢిల్లీ,జూన్ 22 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం భేటీ అయ్యారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి రైల్వేమంత్రితో రైల్ భవన్‌లో ఆయన సమావేశమయ్యారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 అనుమతులపై వారు చర్చించారు. ఐఆర్ఎఫ్‌సీ రుణ నిధుల విడుదలపైనా నేతలు సమీక్షించినట్లు సమాచారం.

మిగతా2లో...



## ఆర్డీఎస్ నీటిపై రాజీలేదు

**రైతుల ప్రయోజనాలు కాపాడి తీరుతాం**

**నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష**

**హైదరాబాద్,జూన్ 22 :** తెలంగాణ హక్కుల పరిరక్షణెళి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై రాజీ ఉండదని తేల్చిచెప్పారు. ఆర్డీఎస్ ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సోమవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్, తుంగభద్ర డ్యామ్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. తుంగభద్ర జలాల వినియోగంపై తెలంగాణ హక్కులను బలంగా వినిపించాలని

మిగతా2లో...



## లక్నోలో భారీ అగ్నిప్రమాదం

- కోచింగ్ సెంటర్‌లో మంటలు..14మంది దుర్మరణం
- తక్షణమే చర్యలకు దిగిన యూపి సిఎం యోగి
- ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి



**లక్నో,జూన్ 22 :** ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అలీగంజ్ జిల్లా పూర్నియా ప్రాంతంలో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో కోచింగ్ సెంటర్‌లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. మంటలు వేగంగా

మిగతా2లో...

## ఇందిరమ్మ రాజ్యాం.. ఇంటింటా సంక్షోభం

- ప్రజలను విస్మరించి పార్టీ పెద్దల కోసం పాలన
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు




## ఓట్, సీట్ చోరీలో
# బిజెపి నిమగ్నం

**సర్ ప్రక్రియ ఓట్ల తొలగింపుకే ప్రాధాన్యం**

**ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు వంద ఖాయం**

**బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణలో టీపీసీసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**



**హనుమకొండ,జూన్ 22 :** సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే కార్యక్రమం జరుగుతోందని ఆరోపించారు. బెంగాల్‌లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని దుయ్యబట్టారు. ఓట్లేకాదని.. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటును కూడా దొంగిలించారని విమర్శించారు. ఇక దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడుందని ప్రశ్నించారు. ఓట్ల చోరీయే కాకుండా సీట్ల చోరీకి కూడా భాజపా పాల్పడుతోందని మహేశ్‌కుమార్ గౌడ్ మిగతా2లో...



## సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం

- జిల్లాకో మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి అమలు
- ఏడాది కాలంలో 3.65 లక్షల పాస్‌బుక్‌ల జారీ
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జూన్ 22 :** రైతు భూమికి చట్టబద్ధమైన రక్షణ, స్పష్టమైన హక్కులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

మిగతా2లో...

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు
# పూర్తి సహకారం

**● దేవరకద్ర డిఆర్ఎస్ ప్రాజెక్ట్ సత్వరం చేపట్టాలి ● కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో సిఎం రేవంత్ భేటీ ● రక్షణ భూములు కేటాయించినందుకు కృతజ్ఞతలు**



**న్యూఢిల్లీ,జూన్ 22 :** ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి రాష్ట్రం అన్ని విధాలా సహకారం అందిస్తుందని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధా న్యమిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయి ంపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తా మని కేంద్రమంత్రికి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సోమవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రికి స్పష్టం చేశారు సీఎం. ఆదిలాబాద్‌లో రానున్న భారతీయ వాయుసేన

మిగతా2లో...

## ఎపిలో పలు జిల్లాలకు
# వర్ష హెచ్చరిక

- అప్రమత్తం చేసిన విపత్తు నిర్వహణ శాఖ



**అమరావతి,జూన్ 22:** ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ మేరకు ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం

మిగతా2లో...

## భూమి గురించి అడిగితే ఎస్‌బిఐపై పగబట్టారు

**రాయదుర్గం భూమల వేలంపై హరీష్ రావు ఫైర్**




**మహబూబ్‌నగర్,జూన్ 22 :** హైదరా బాద్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అప్పటి ప్రభుత్వం ఎకరం భూమిచ్చిందని, అయితే...

మిగతా2లో...

## వర్షాకాలంలో
# ప్రజల భద్రతే ప్రాధాన్యం

● ఆర్ అండ్ బి అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలి ● వరదల సమయంలో తక్షణ స్పందన కోసం సిద్ధం ● వరద ప్రాంతాల్లో అధికారులు పూర్తి అప్రమత్తత ● అత్యవసర పరిస్థితుల కోసం యంత్రాలు, సామగ్రిని సిద్ధం చేయాలి ● రెడ్ అలర్ట్ సమయంలో 24 గంటల పాటు క్షేత్రస్థాయిలో ఉండాలి ● నష్టం జరిగిన 24 గంటల్లోపు పూర్తి నివేదికలు సమర్పించాలి ● రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



# లక్నోలో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపించడంతో భవనం మొత్తం దట్టమైన పొగతో నిండిపోయింది. దీంతో లోపల ఉన్న విద్యార్థులు ఊపిరాడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో దాదాపు 14 మంది మృతి చెందినట్లు సమాచారం. ఈ భవనంలో కోచింగ్ సెంటర్‌తో పాటు పలు దుకాణాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో ఐదుగురు నుంచి ఏడుగురు విద్యార్థులు భవనం నుంచి దూకినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఎనిమిది ÷రిరజన్లతో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, పలువురు విద్యార్థులు భవనంలో చిక్కుకుపోయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిప్రమాదంపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహాయక చర్యలను వేగవంతం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఘోర అగ్నిప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ విషాద ఘటన నేపథ్యంలో ప్రధానమంత్రి జాతీయ ఉపశమన నిధి నుంచి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన ప్రతి ఒక్కరికీ రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అలీగంజ్ ప్రాంతంలోని ఓ కోచింగ్ సెంటర్‌లో జరిగిన ఈ అగ్నిప్రమాదం దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఈ ఘటనలో దాదాపు 14 మంది మృతి చెందినట్లు సమాచారం. లఖ్‌నవూ కోచింగ్ సెంటర్ అగ్నిప్రమాద స్థలాన్ని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సందర్శించారు. అగ్నిప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో కొంతమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. అలాగే బాధిత కుటుంబాల కు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఘటనపై పూర్తి వివరాలు సేకరించి నివేదిక అందించాలని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ (డీజీపీ), అదనపు ప్రధాన కార్యదర్శి (హోం)లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# ఓట్, సీట్ చోరీలో బిజెపి నిమగ్నం

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను కావాలనే తిరస్కరించారని ఆరోపించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్‌ఐఆర్‌పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో మీనాక్షి నటరాజన్‌తో కలిసి మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు దోపిడీ చేసి ఇప్పుడు కేటీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ దోపిడీని ప్రజలు మరిచిపోయారనే భ్రమలో కేటీఆర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ వంద సీట్లు గెలవడం ఖాయమని మహేశ్ కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సొంత ఎజెండాతో ముందుకెళ్తున్నారని.. అందుకే వాస్తవాలు చెప్పేందుకు ఇక్కడికి వచ్చామని మహేశ్ తెలిపారు. కేటీఆర్ ఏ ముఖం పెట్టుకుని తిరుగుతున్నారని నిలదీశారు. పదేళ్లలో జరిగిన దోపిడీ, అవినీతి, అక్రమాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆస్తుల కోసం చెల్లిని గెంటేసిన కేటీఆర్ ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారన్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటు విషయంలో బీఆర్ఎస్ తీరు బీజేపీకి బలం చేకూర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తిస్తున్నామని.. కాస్త ఆలస్యం కావడంలో తమ తప్పిదం ఉందన్నారు. తప్పకుండా అందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ రాజ్యాం..ఇంటింటా సంక్షోభం

**హనుమకొండ,జూన్ 22:** బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలను ఆదుకుంటే... కాంగ్రెస్ నేతలు వారి పెద్దలను చూసుకుంటున్నారని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో రాజకీయం దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలను నమ్మి.. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టంకట్టారన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా సంక్షోభమని విమర్శించారు. మడికొండలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్, సోషల్ మీడియా శిక్షణా తరగతుల కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని.. పంటల కొనుగోలు విషయంలో రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి రెండున్నరేళ్లు అయ్యిందని... అయినా ప్రజల మమకారం పోలేదని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రమంతటా గులాబీ జెండా రెపరెపలే కనిపిస్తున్నాయన్నారు. 'అధికారం ఎవరికీ శాశ్వతం కాదు... అధికారం మనకు మాత్రమే సొత్తు అనుకోవద్దు. ప్రజలకు మేలు చేస్తారేమో అని ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు' అని చెప్పారు. దేశం మొత్తం కాంగ్రెస్ అనే దరిద్రాన్ని వదిలించుకుందని.. కానీ 420 హామీలు ఇవ్వడంతో తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. మూడు నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. బాండ్ పేపర్లు ఇచ్చి, పథకాల వరద పారిస్తామన్నారని తెలిపారు. సీఎం రేవంత్ నోరు తెరిస్తే బూతుల బురద తప్ప... అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. కండలు తిరిగిన ఉస్తాదు అయినా మూడు నెలల్లోనే పిల్లలను పుట్టిస్తారా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. మూడు నెలల్లోనే పిల్లలు పుట్టరని తెలుసని, కానీ 30 నెలల్లో పుట్టకపోతే ఏమనాలని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో బూతుల మోతలు, పచ్చి అబద్ధాలు తప్ప ఏమీ లేవని మాజీ మంత్రి విమర్శించారు. ఢిల్లీ చేతుల్లో పాలన పెడితే నష్టం తప్పదని మొదటినుంచీ చెబుతున్నామని అన్నారు. వంద సార్లు ఢిల్లీకి పోయిన సీఎం రేవంత్.. రాష్ట్రానికి వంద పైసలైనా తెచ్చారా అని ప్రశ్నించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే.. డబ్బుల సంచులన్నీ ఢిల్లీకి పంపిస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు ఎగొట్టి, యూరియా కోసం లైన్‌లలో నిలబడే పరిస్థితికి రైతులను తీసుకొచ్చారన్నారు. 30 నెలల్లో వినాశనం జరిగిందని.. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సోమవార రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన 2025 ఏప్రిల్ 14 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 3.65 లక్షల పాస్‌బుక్‌లు జారీ చేసినట్లు వెల్లడించారు. తంలో పాస్‌బుక్ కోసం రైతులు నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితులకు ముగింపు పలుకుతూ రైతు దరఖాస్తు చేసిన వెంటనే పాస్‌బుక్ అందే విధంగా వ్యవస్థను పారదర్శకంగా, వేగవంతంగా రూపొందించామని చెప్పారు. రైతు ఒక్కసారి దరఖాస్తు చేస్తే తిరిగి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా వ్యవసాయ భూముల క్రయవిక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జత చేసే నిబంధనను ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఐదు మండలాల్లో పరిస్థితులను మంత్రిగారు సమీక్షించారు. ఈ విధానం విజయవంతంగా కొనసాగుతోందని అధికారులు వివరించగా, అక్కడి అనుభవాలు, సమస్యలను పరిగణనలోకి తీసుకుని త్వరలోనే రెండో దశలో ప్రతి జిల్లాకు ఒక మండలంలో అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో మరింత వేగం పెంచాలని మంత్రి గారు ఆదేశించారు. మొత్తం 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులలో, ఇప్పటివరకు ఆరు లక్షల దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలియజేశారు. మిగిలిన దరఖాస్తులకు వచ్చే 15 రోజుల్లో నోటీసులు జారీ పూర్తి చేయాలని, ఆ తర్వాత 30 రోజుల గడువు ముగిసిన వెంటనే అర్హులైన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. త ప్రభుత్వం సాదాబైనామా అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దరఖాస్తులు స్వీకరించినప్పటికీ వాటి పరిష్కారానికి 2020 ఆర్వోఆర్ చట్టంలో సరైన నిబంధనలు లేకపోవడం వల్ల వేలాది మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కానీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తమ ప్రభుత్వం నిబంధనలను సవరించి దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టిందని తెలిపారు.

# వర్షాకాలంలో ప్రజల భద్రతే ప్రాధాన్యం

**హైదరాబాద్,జూన్ 22:** రాష్ట్రంలో వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి రవాణా వ్యవస్థను నిరంతరం కొనసాగించడంతో పాటు, వరదల వల్ల రహదారులు, వంతెనలు, కల్వర్టులు తదితర మౌలిక సదుపాయాలకు కలిగే నష్టాన్ని తగ్గించేందుకు సమీక్ష నిర్వహించి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు..రాష్ట్ర రోడ్లు / భవనాల శాఖ ప్రత్యేక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)ను విడుదల చేసినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇదివరకే తాను సమీక్షించిన అంశాల మేరకు ఆర్/బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థాయిల ఆర్ అండ్ బి అధికారులు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని మంత్రి సూచించారు. జూన్ నుంచి అక్టోబర్ వరకు వర్షాకాలం ముగిసే వరకు సూపరింటెండింగ్ ఇంజినీర్ నుంచి అసిస్టెంట్ ఇంజినీర్ వరకు అన్ని స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. త్యవసర పరిస్థితులను.. ఎదుర్కొనేందుకు జేసీబీలు, ఎక్స్కవేటర్లు, టిప్పర్లు, డీ-వాటరింగ్ పంపులు, ఇసుక సంచులు, కంకర, తారు, ఆర్‌సీసీ సామగ్రి, హెచ్‌డీపీఈ పైపులు తదితర అవసరమైన పరికరాలు, సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత ప్రాంతాలు, ముంపు ప్రమాదం ఉన్న రహదారులు, వంతెనలు, కల్వర్టులు, కట్టల బలహీన ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రతి ప్రమాదకర ప్రాంతానికి ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ), తెలంగాణ డిజాస్టర్ ప్రివెన్షన్ అండ్ సేఫ్టీ పోర్టల్, తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ జారీ చేసే హెచ్చరికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,పోలీస్,రెవెన్యూ, ఇరిగేషన్,విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రహదారులు దెబ్బతిన్న వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని, వరద నీరు తగ్గిన వెంటనే తాత్కాలిక పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. నష్టం జరిగిన 24 గంటల్లోపు ఫోటోలు, జీపీఎస్ వివరాలతో నష్టం అంచనా నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.

ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అత్యవసర పనుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఇంజినీర్లకు అప్పగించిన అధికారాల మేరకు తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.

వరదల కారణంగా చేపట్టే పునరుద్ధరణ పనుల వ్యయాన్ని ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఎంఎఫ్ నిబంధనల ప్రకారం నిర్వహించాలని పేర్కొన్నారు.వర్షపాతం తీవ్రతను బట్టి రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్,ఎల్లో,ఆరెంజ్, రెడ్ కలర్-కోడ్ ఆధారిత హెచ్చరిక వ్యవస్థను అమలు చేయనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పూర్తి సహకారం

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్‌పోర్ట్‌ను భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహకరిస్తామని వివరించారు. భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎమ్ఆర్‌వో , హ్యాంగర్ సౌకర్యాలను పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇటీవల పశ్చిమాసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అత్యంత అనుకూలమైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను ఆ దిశగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డీఆర్డీవో/డీఆర్‌డీఎల్ ఎంచుకున్న ప్రదేశంలో వారికి సంబంధించిన కీలకమైన ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలని కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హస్తిన పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. దాదాపు 20 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణభూములు బదలాయించినందుకు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందువల్ల ఆదిలాబాద్‌లో వాయుసేన విమానాశ్రయానికి సహకరిస్తామన్నారు.

# ఎపిలో పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలకు సంస్థ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. వర్షంతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని పేర్కొంది. రాయలసీమల్లో అనేకచోట్ల వర్షాలు, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 23 నాటికి రుతుపవనాల పురోగతి ఉంటుందని అంచనా వాతావరణ శాఖ వేసింది. మరోవైపు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ స్పందిస్తూ.. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిడుగుపాటు ముప్పు ఉన్నందున ఎట్టిపరిస్థితుల్లోనూ చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్స్, బహిరంగ ప్రదేశాల్లో నిలబడవద్దని హెచ్చరించారు. పొలాల్లో పనిచేసే రైతులు, పశువుల కాపరులు సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సిఎం భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల కిషన్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో రైలుకు ఐఆర్ఎఫ్‌సీ రుణం త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. రైల్వేమంత్రితో భేటీ ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ క్రమంలో తాజా సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ టేకోవర్, మెట్రో ఫేజ్ 2 విస్తరణ, ఐఆర్ఎఫ్‌సీ పెండింగ్ నిధులు గురించి ఈ సమావేశంలో చర్చించనున్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి మధ్య డైలాగ్ వార్ జరుగుతోన్న వేళ ఈ భేటీకి ప్రాధ్యానత సంతరించుకుంది. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం నడుస్తోన్న విషయం తెలిసిందే. ఇరువురు ఒకరిపై ఒకరు విమర్శలు వర్షం కురిపించుకుంటున్నారు. కిషన్ రెడ్డి వల్లే హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 ప్రాజెక్ట్ ఆగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించగా.. తన వల్ల తెలంగాణకు రావాల్సిన ఏ ప్రాజెక్ట్ ఆగిపోలేదని కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అయితే, హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్ ఫేజ్ 2 అనుమతులు, పెండింగ్ నిధులపై చర్చించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ అరేంజ్ చేయాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు.

# ఆర్డీఎస్ నీటిపై రాజీలేదు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర నీటి పంపిణీ అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఎగువ రాష్ట్రాల చర్యల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కృష్ణా పరీవాహక ప్రాంత రైతుల సాగు అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ట్రిబ్యునల్, బోర్డులు, అంతర్రాష్ట్ర సమావేశాల్లో తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తామని చెప్పారు. చట్టపరమైన, సాంకేతిక, పరిపాలనా అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ వాటా నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తేల్చిచెప్పారు. రైతుల సాగునీటి అవసరాల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్ని అయినా తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. తెలంగాణ రైతుల హక్కులు, సాగునీటి భద్రత కోసం ప్రభుత్వం అన్ని వేదికలపై పోరాడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# భూమి గురించి అడిగితే ఎస్‌బిఐపై పగబట్టారు

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి బ్యాంక్‌కు ఇచ్చిన భూమిని అమ్మేసిండని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. అంతేగాకుండా ఇప్పుడు ఎస్‌బిఐ మీద పగపట్టిండని మండిపడ్డారు. అచ్చంపేట బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎస్‌బీఐకి ఇచ్చిన భూమిని వేలానికి ఇచ్చిండు.. భూమిని అమ్మేసిండు. అమ్మేస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్టుకు వెళ్లింది. మాకు ఎకరం భూమి ఇచ్చిర్రు. ఇది కూడా ఉచితంగా ఏం ఇయ్యలేదు. మేము దాదాపు రూ.20 కోట్లు పెట్టి ఈ భూమి కొనుక్కున్నమని.. ఈ భూమి మా పొజిషన్‌లో ఉన్నది. పైసల్ పెట్టి కొన్న మా భూమి రేవంత్ రెడ్డి ఎట్లా అమ్ముకున్నడు.. అని హైకోర్టుకు పోయారన్నారు.కోర్టు వాళ్లు పైసలు పెట్టి కొన్నది నిజమే కదా ఈ అమ్మకం తప్పు అని స్టే ఇచ్చింది. ఖతం రేవంత్ రెడ్డి ఎస్‌బీఐ మీద పగపట్టిండు. ఎస్‌బీఐని నిషేధిస్తాం. ఎస్‌బీఐలో ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లు బయటకు తీసేస్తాం. ఎస్‌బీఐకి రాష్ట్ర ప్రభుత్వానికి ఉండే ఖాతాలన్నీ తీసేస్తా.. అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా బ్లాక్ మెయిల్ చేస్తుండు.. రేవంత్ రెడ్డి తీరు ఎవరన్నా ప్రశ్నిస్తే పగబడ్తమన్నట్టు ఉంది. ఇవాళ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానే నిషేధిస్తా అంటున్నడు.. రేపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వరల్డ్ బ్యాంక్ కూడా నీ మాట వినలేదనుకో దాన్ని కూడా నిషేధిస్తా అంటాడు అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఒక ఒక బ్యాంక్ అయితే కావాలి కదా.. ఎవరు నీకు వ్యతిరేకంగా మాట్లాడితే ఆ బ్యాంక్‌నే నిషేధిస్తా అంటే మరి ఏం చేస్తడు.. నాకో డౌటు..కొత్తగా కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెడ్తడో ఏమో.. పెట్టినా పెడ్తడు మస్త్ జమ అయినయ్ పైసలు. రేపు ఎనుముల కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెట్టినా పెడ్తరన్నారు హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

# ఒకే ఇంట్లో నలుగురు అనుమానాస్పద మృతి

## - భార్యాభర్తలతో పాటు, మరో ఇద్దరి మృతదేహాలుగా గుర్తింపు

**నల్లగొండ,జూన్ 22:** నల్లగొండ పట్టణంలోని తెలంగాణ కాలనీలో విషాదం చోటుచేసుకుంది. ఒకే ఇంట్లో నలుగురు మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. మృతుల్లో భార్యాభర్తలు సుల్తాన్, హసీనా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మరో ఇద్దరి వివరాలు ఇంకా తెలియరాలేదు. నల్లగొండ ప్రకాశం బజార్‌లో సుల్తాన్ బ్యాగుల వ్యాపారం నిర్వహిస్తుండగా, హసీనా ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటన ఆత్మహత్యా? లేక హత్యా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇంట్లో నలుగురు మృతిచెందడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘటనా స్థలం నుంచి ఆధారాలను సేకరిస్తున్న పోలీసులు, మృతుల బంధువులు, స్థానికులను విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# భూపాలపల్లిలో ఘోర ప్రమాదం..

- అక్కడికక్కడే మృతి చెందిన జిల్లా రవాణా శాఖ అధికారి
- వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఢీకొట్టిన లారీ
- విధుల్లో జాయిన్ అయిన 17 రోజులకే ఘటన..
- భూపాలపల్లిలో తీవ్ర విషాదం..







**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 22(పీపుల్స్ న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. వాహనాలు తనిఖీ చేస్తున్న జిల్లా రవాణా శాఖ అధికారిని లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఆర్టీవో మృతి చెందారు. సుమారు 17 రోజుల క్రితం భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారిగా నియామకం అయిన వెంకన్న విధుల్లో భాగంగా సోమవారం ఉదయం వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో ఓ లారీ స్పీడుగా వచ్చి నేరుగా ఆర్టీవోను ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు జిల్లా రవాణా శాఖ అధికారిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. జిల్లా రవాణా శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వెంకన్న ఆకస్మికంగా లారీ ఢీకొని మృతి చెందడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇంతకుముందు భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారిగా విధులు నిర్వహించిన మహమ్మద్ సంధాని ఇటీవలె జగిత్యాల జిల్లాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో జగిత్యాల జిల్లాలో సేవలందించిన వెంకన్న భూపాలపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ క్రమంలోనే ఇలాంటి విషాదకర ఘటన చోటు చేసుకోవడం పలువురి హృదయాలను కదిలింపజేసింది. ఇదిలా ఉండగా లారీ డ్రైవర్ కావాలనే పథకం ప్రకారం ఆర్టీవోను ఢీ కొట్టి చంపేశాడా..? లేదా లారీ అదుపుతప్పి ఢీ కొట్టిందా అనేది స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. దీనిపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.


# నేలకొండపల్లి యస్ఐ, పి. సంతోష్ ను ఘనంగా సన్మానిచ్చిన బి .ఆర్. యస్ నాయకులు తెలగొర్ల లింగస్వామి.



**ఖమ్మం/నేలకొండపల్లి/జూన్22/(పీపుల్స్ న్యూస్)**
నేలకొండపల్లి పిఎస్ లో పనిచేపనిచేసి ఉద్యోగంలో భాగంగాబదిలీ అయి వెళ్తున్న సంతోష్ ఎస్.ఐ గారికి రియల్ ఎస్టేట్ మండల అధ్యక్షుడు, బి ఆర్ యస్ నాయకులు, తేలగొర్ల లింగ స్వామి, మరియు మైస శంకర్, ఎండి వాజిద్, చింతలపాటి భాస్కర్, చిన్నికృష్ణ, నరసి ంహ చారి, షేక్ కాసిం సాహెబ్, రామ్మూర్తి, శాల్వాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి రియల్ ఎస్టేట్ అధ్యక్షులు, బి ఆర్ యస్ నాయకులు,తెల్ల గొర్ల లింగస్వామి మాట్లా డుతూ. మీరు నిరంతరము ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ,ప్రజల మన్నలనుపొందారు అని, ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు, అని, భవిష్యత్ లో మీరు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభినందిచారు.మీ సేవలు మరవలేనివి అని కొనియాడారు.

# బిల్డర్లను భయబ్రాంతులకు గురిచేసిన రౌడీ షీటర్ అరెస్ట్

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 22 (పీపుల్స్ న్యూస్):**



బిల్డర్లను భయభ్రాంతులకు గురిచేసి, పెద్ద ఎత్తున డబ్బు వసూలు చేస్తున్న ఒక ప్రమాదకరమైన రౌడీ షీటర్‌ను సోమవారం దాబీర్‌పురా పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం.. కింగ్ కోఠి కి చెందిన హబీబ్ అలీ బాగ్దాదీ (57), అబిడ్స్ రోడ్ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్ గా నమోదైంది. అజాంపురాకు చెందిన ప్రముఖ బిల్డర్ సయ్యద్ యూసుఫ్ షరీఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. బాధితుడు ప్రస్తుతం మలక్‌పేట పరిధిలోని కాలాడెరా లో ఒక నూతన భవన నిర్మాణాన్ని చేపట్టారు.రూ. 50 లక్షల డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా నిందితుడు హబీబ్ అలీ బాగ్దాదీ, బాధితుడిని నిరంతరం వేధిస్తూ రూ. 50,00,000లక్షలు ఇవ్వాలని, లేకపోతే తీవ్రమైన క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపుతానని బెదిరిస్తూ వస్తున్నాడు. సుమారు రెండు నెలల క్రితం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో, నిందితుడు నిర్మాణ స్థలంలోకి అక్రమంగా చొరబడి, అక్కడ పనిచేస్తున్న ప్లంబర్‌ను బిల్డర్ ఎక్కడ అని ప్రశ్నించాడు. బాధితుడిని అసభ్య పదజాలంతో దూషించాడు. ప్లంబర్ దీనిని నిలదీయగా, నిందితుడు తన నడుముకున్న కత్తిని తీసి చూపిస్తూ, తన డిమాండ్లు నెరవేర్చకపోతే బిల్డర్‌పై అక్రమ కేసులు పెట్టి జీవితాన్ని నాశనం చేస్తానని భయపెట్టాడు. దీంతో భయాందోళనకు గురైన ప్లంబర్ మౌనంగా ఉండిపోయాడు. ఈ నెల 09 వ తేదీన నిందితుడు మళ్లీ నిర్మాణ స్థలానికి వచ్చి, అక్కడి వాచ్‌మన్‌ను , ఫిర్యాదుదారుడిని డబ్బుల కోసం తీవ్రంగా బెదిరించాడు. నిందితుడు గతంలో సౌదీ అరేబియాలో ఉండేవాడు. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత, నూతనంగా నిర్మించే భవనాల యజమానులను , బిల్డర్లను లక్ష్యంగా చేసుకుని వసూళ్లకు పాల్పడటం ప్రారంభించాడు. అతను కొత్త భవనాల వద్దకు వెళ్లి, అక్కడ ఉన్న లోపాలు లేదా నిబంధనల ఉల్లంఘనలను గుర్తిస్తాడు. వాటిని ఫోటోలు తీసి, ఫేస్‌బుక్ సోషల్ మీడియాలో జీహెచ్ఎంసీ, ఆదాయపు పన్ను శాఖ ముఖ్యమంత్రి కార్యాలయం , డిరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయాల అధికారిక ఖాతాలను ట్యాగ్ చేస్తూ పోస్ట్ చేస్తాడు. ఆ తర్వాత సదరు బిల్డర్లను బ్లాక్‌మెయిల్ చేసి పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తాడు. వారు డబ్బులు ఇవ్వడానికి నిరాకరిస్తే, ఆయా ప్రభుత్వ శాఖలలో భవనాల కూల్చివేతకు ఫిర్యాదులు చేస్తాడు. నిందితుడిపై ఉన్న నారాయణగూడ, అబిడ్స్ రోడ్ లలో కేసులు ఉన్నాయి. ఈ కేసును దాబీర్‌పురా పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఎన్. నవీన్ వారి బృందం, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. ఉపాశంకర్ మార్గదర్శకత్వంలో విజయవంతంగా దర్యాప్తు చేస్తున్నారు.ఈ మొత్తం ప్రక్రియ మలక్‌పేట డివిజన్ ఏసిపి ఎల్. రాజా వెంకట్ రెడ్డి, చార్మినార్ జోన్ అడిషనల్ డిసిపి కె. మహమ్మద్ మజీద్ పర్యవేక్షణలో జరిగింది. కేసు తదుపరి దర్యాప్తు పురోగతిలో ఉంది.

# సాధించుకున్న వర్గీకరణ ఫలాలను సద్దినియోగం చేసుకోండి.

**- వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి.**



**వరంగల్ /నర్సంపేట/ఖమ్మం/జూన్22/(పీపుల్స్ న్యూస్)**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరగని ఉద్యమాలు నిర్వహించి అనేక ప్రాణ త్యాగాలకు ఒడిగట్టి ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని ఎన్నో అడ్డంకులు అవరోధాలను దాటుకొని దేశంలో మూడు దశాబ్దాల పైబడి పోరాటాలు నిర్వహించి సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ మాదిగ ఉపకులాలు విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆనందరావు మాదిగ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండల పరిధిలోని మహేశ్వరం లక్కినెపల్లి మరియు ఇటుకాలపల్లి గ్రామాలలో ఆయా గ్రామ ఎమ్మార్పీఎసు గ్రామ కమిటీల ఆధ్వర్యంలో



నిర్వహించిన విద్య పై విద్యా అవగాహన చైతన్య సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలను విద్యా ఉద్యోగ అవకాశాలకు ఆమడ దూరంలో పెట్టిన ఈ బ్రాహ్మణ వ్యవస్థలో ఆనాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి రాజ్యాంగాన్ని రచించిన సందర్భంలో మాల మాదిగల్లోని 59 కులాలకు 15% రిజర్వేషన్లు కేటాయించడం ద్వారా ఆ రిజర్వేషన్ ఫలాల్లో భాగంగా భారతదేశానికి స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు దాదాపు 8 దశాబ్దాలు పైబడి మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలకు కేవలం ఒకటే ఒకటిన్నర శాతం మాత్రమే రిజర్వేషన్ ఫలాలు దక్కిన దాఖలాలు ఉన్న సందర్భం సమాజం మొత్తానికి విదితమేనని అట్లాంటి పరిస్థితి నుండి ఎంఆర్పిఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన పోరాటంలో ఈ భారత దేశ అత్యున్నత న్యాయస్థానం ద్వారా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్ర చూడు గారి ఏడుగురు జడ్జీల ధర్మాసనం ఇచ్చిన తీర్పు ను అనుసరించి మాదిగ మాదిగ



ఉపకులాల ప్రజలకు 9% రిజర్వేషన్లను కేటాయించడం జరిగింది. ఆ తొమ్మిది శాతం రిజర్వేషన్ ఫలాలను నేడు మాదిగ మాదిగ ఉపకులాల విద్యార్థిని విద్యార్థులు అందుకోవాలి అంటే అందుకు ఏకైక మార్గం చదువు ఒక్కటేనని ఆ చదువు లేకపోతే సాధించుకున్న వర్గీకరణ పలాలు దక్కే అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేసారు అందుకు మాదిగ ఉపకులాల విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బడి మానేసిన పిల్లలను బడిబాట పట్టించుతూ మధ్యలో మానేసిన పిల్లలను మరల బడిలో విద్యపై అవగాహన వారికి పెంపొందించి వారిని విద్యలో కొనసాగే విధంగా శ్రద్ధ వహించాలని ఆయన కోరారు జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ 32వ జన్మదిన వేడుకలను వాడవాడల బస్తీ బస్తీనా ఒక పండగ వాతావరణం లో ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు జెండా దిమ్మలు లేని బస్తీలలో పల్లెల్లో నూతన జండా దిమ్మలను ను నిర్మించుకొని జూలై 7 నాటికి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాల సంబరాలు అంబరాలను అంటే విధంగా ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సదస్సులలో ఆయా గ్రామాల పెద్దలు సారంగపాణి బాబు మాదిగ దౌడు రవి మాదిగ లక్కినపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులుగా భారపాక భాస్కర్ మాదిగను మరియు కార్యదర్శిగా సుద్దాల రాజు మాదిగను, బారపాక రాకేష్ మాదిగ, అధికార ప్రతినిధిగాను భారపాక సురేష్ మాదిగను, సహాయ కార్యదర్శి గారు భారపాక బాబు మాదిగ, ఉపాధ్యక్షులుగా అదేవిధంగా మహేశ్వరం గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులుగా ఎర్రాల క్రాంతి కుమార్ మాదిగ, అధికార ప్రతినిధిగా బొక్క రాజు మాదిగ, ఉపాధ్యక్షులుగా బొక్క రమేష్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా ఎరాల కరుణాకర్ మాదిగ సహాయ కార్యదర్శిగా దరుకూరి నాగరాజు మాదిగ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది లక్నేపల్లి గ్రామ మాదిగ మహిళా సమైక్య అధ్యక్షురాలుగా భారత కమలక్క మాదిగను అధికార ప్రతినిధిగా మంద కమల మాదిగను ఉపాధ్యక్షురాలుగా మంద పద్మ ప్రధాన కార్యదర్శిగా బారపాక లక్ష్మీ మాదిగను సహాయ కార్యదర్శిగా సాంబ మాదిగను ప్రచార కార్యదర్శిగా భారపాక ఎలేంద్ర మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సదస్సులలో ఆయా గ్రామాలలో అధిక సంఖ్యలో మాదిగ మహిళలు మాదిగ విద్యార్థిని విద్యార్థులు పెద్దలు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**బూర్గంపహాడ్, జూన్ 22 :** బూర్గంపహాడ్ మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా పర్యటించారు. తొలుత బూర్గంపహాడ్ గురుకుల విద్యాలయాన్ని సందర్శించి కిచెన్షెడ్, స్టోర్ రూమ్, తరగతి గదులు, వసతి గృహాలను తనిఖీ చేశారు. కిచెన్ షెడ్లో విద్యార్థులకు అందించే భోజన నాణ్యత, వంట తయారీ విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలని అధికారులను ఆదేశించారు. వంటశాల, భోజనశాల పరిసరాల్లో పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని సూచిస్తూ అక్కడ ప్రదర్శించిన భోజన మెనూ చార్ట్‌ను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలన్నారు. అనంతరం తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మెనూ అమలులో లోపాలు లేకుండా చూడాలన్నారు. అనంతరం స్టోర్ రూమ్లో నిల్వచేసిన బియ్యం, పప్పుధాన్యాలు నిత్యావసర సరుకులు, కూరగాయల నాణ్యత పరిశీలించి తాజా కూరగాయలనే వాడాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీపడవద్దని సూచించారు. విద్య, వసతి, భోజనం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలు తెలుసుకుని నూతన విద్యాసంవత్సరంలో విద్యార్థుల చేరికలు, హాజరు శాతం, బోధన కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులను అడిగి తెలుసుకుని విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అన్ని చర్యలు చేపట్టాలన్నారు.

# అడిగినంత ఇవ్వండి ఇష్టమొచ్చినట్టు కట్టుకోండి !

- జీహెచ్ఎంసీకి భారీగా గండి కొడుతున్న వైనం
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది
- అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు.







**కూకట్ పల్లి : జూన్ 22 (పీపుల్స్ న్యూస్)**
అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేస్తామని ప్రగల్భాలు పలుకుతున్న నేతల హామీలు గాలిలో మేడలై వెలుస్తున్నాయి. నిబంధనలను ఎవరు అతిక్రమించినా, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని బల్ల గుద్ది చెబుతున్న అధికారులు బల్ల ల కింద చేతులు చాస్తున్నారు. అక్రమ నిర్మాణం దారులకు అండదండలు అందిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎయిడ్స్ కన్నా భయంకరమైన అవినీతి రోగం వ్యాపిస్తోంది. పట్టణ ప్రణా ళిక విభాగం అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమణ నిర్మాణ దారులకు అడ్డదారిలో అనుమ తులు ఇస్తూ వారిని ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా అడిగినంత ఇస్తే అన్నీ సక్రమమే అన్న విధంగా అధికారులు వ్యవహరిస్తున్న తీరు విస్మయానికి గురి చేస్తోంది. అవినీతిని పూర్తిగా నిర్మూలించేందుకు నూతన వ్యవస్థను తీసుకు వస్తాను అంటున్న ప్రభుత్వ ప్రకటనల తో అప్రమత్తమైన కొందరు అధికారులు నూతన దారులు వెతుకుతున్నారని సమాచారం. ఆ దిశగా సర్కిల్ 51 సిబ్బంది చట్టంలోని లొసుగులను ఆధారంగా చేసుకొని నిర్మాణం దారులకు అనుమతులు మంజూరు చేస్తున్నారనీ స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్కిల్ 51 పరిధిలోని అడ్డగుట్ట తదితర ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని ప్రజ లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయా ప్రాంతాలలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణా లపై ఉన్నతాధికారులు సైతం ఎలాంటి ఊసే ఎత్తడం లేదు. అవినీతికి పాల్పడుతూ అందినకాడికి దండుకుంటున్న వారిపై ప్రభుత్వం ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదు. జి ప్లస్ టు వరకు అనుమతులు తీసుకుని నాలుగు నుండి అంతస్థులు వరకు నిర్మాణం చేపడుతున్న సిబ్బంది ఆ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదంటే ఏ మేరకు అవినీతి జరుగుతుందో... బల్దియా ఆదాయానికి ఎంత గండి కొడుతున్నారో ఇట్టే అవగతమవుతుంది. తూతూమంత్రంగా ఓవైపు తాత్కాలికంగా డామేజ్ చేస్తూ మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులకు తెరలేపుతు న్నారు. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు కొరడా ఝుళిపించాలని స్థానికులు కోరుతున్నారు.

# తెలంగాణ పోలీస్ అకాడమీలో ఎన్డీపీఎస్ పై ప్రత్యేక శిక్షణ











**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో జూన్ 22 (పీపుల్స్ న్యూస్) :**
మాదక ద్రవ్యాల నియంత్రణలో పోలీసు సామర్థ్యాల పెంపుపై సోమవారం తెలంగాణ పోలీస్ అకాడమీలో ఎన్డీపీఎస్ పై ప్రత్యేక శిక్షణ ప్రారంభమైంది. ఈ శిక్షణలో అకాడమీ ఇండోర్ ఫ్యాకల్టీ, పోలీస్, లా, ప్రాసిక్యూషన్ , ఫోరెన్సిక్ విభాగాల సభ్యులు పాల్గొన్నారు. అదనంగా అసిస్టెంట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, నరహరి, డిఎస్పీలు సతీష్ కుమార్, జ్ఞానేంద్ర రెడ్డి, ఆదూరి శ్రీనివాసరావు, సందీప్ రెడ్డి, భాస్కర్, రామారావు దేవరెడ్డి, లా ఫ్యాకల్టీ వరలక్ష్మి, డాక్టర్ రవికుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు , మానసిక ప్రభావిత పదార్థాల చట్టం కింద నమోదయ్యే కేసుల దర్యాప్తులో పోలీసు అధికారుల నైపుణ్యాలు, చట్టపరమైన అవగాహన , దర్యాప్తు సామర్థ్యాలను మెరుగుపరచే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ అకాడమీలో 37వ బ్యాచ్ “ఎన్డిపిఎస్ కేసుల దర్యాప్తు కోర్సు” ప్రారంభించారన్నారు. ఈ కోర్సు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 5,000 మందికి పైగా పోలీసు అధికారులు శిక్షణ పొందడం విశేషమన్నారు. నాలుగు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంఅకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమంలో సిద్ధాంతపరమైన అవగాహనతో పాటు ప్రాయోగిక దర్యాప్తు నైపుణ్యాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతోంది. ఎన్డీపీఎస్ చట్టం, దర్యాప్తు విధానాలు, ఎస్ఓపీ లు, సన్నివేశ ఆధారిత ప్రాక్టికల్ వ్యాయామాలు, డిజిటల్ టూల్స్ వినియోగం , తాజా న్యాయ తీర్పులపై శిక్షణ అందించనున్నారు. మొదటి



రోజు నిర్వహించిన సెషన్లలో ఎన్డీపీఎస్ చట్టంపై సమగ్ర అవగాహన, ఎన్డీపీఎస్ కేసుల దర్యాప్తు ఎస్ఓపీ దర్యాప్తులో తప్పనిసరిగా పాటించాల్సిన 25 కీలక దశలు, చట్టపరమైన అనుసరణ, డాక్యుమెంటేషన్ , శాస్త్రీయ దర్యాప్తు విధానాలు అనే అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించారు. ప్రత్యేక ఫ్యాకల్టీ ద్వారా శిక్షణ ఈ సెషన్లను ఈగల్ ఫోర్సెస్‌కు చెందిన ఎసీపీ నర్సింగ్ రావు నిర్వహించారు. ఆయన ఎన్డీపీఎస్ చట్టంలోని ముఖ్యమైన నిబంధనలను వివరించడంతో పాటు, ఈగల్ ఫోర్సెస్ రూపొం దిం ఇచిన తాజా దర్యాప్తు ఎస్ఓపీ ను శిక్షణార్థులకు వివరి ంచారు. దర్యాప్తులో జరిగే సాధారణ పొరపాట్లు, చట్టపరమైన జాగ్రత్తలు , విజయవంతమైన అభియోగ నిరూపణకు అవస రమైన అంశాలపై విలువైన సూచనలు అందించారు.ఈ కోర్సు లో మొత్తం 60 మంది పోలీసు అధికారులు పాల్గొంటున్నారు. వీరిలో 14 మంది కానిస్టేబుళ్లు, 15 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 9 మంది ఎఎస్ఐ లు, 19 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు 3 మంది ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. శిక్షణార్థులు సెషన్లలో చురుకుగా పాల్గొని మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన తాజా దర్యాప్తు విధానాలపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ కోర్సునకు ధనజ కోర్సు డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు.

# జూలై 6 వరకు అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ.

**- కలెక్టర్ కోయ శ్రీహర్ష**




**జూన్ 22 పెద్దపెల్లి**
పెద్దపల్లి జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జిల్లాలోని రామగుండం ప్రాజెక్టులో 4, పెద్దపల్లి ప్రాజెక్టులో 17, మంథని ప్రాజెక్టులో 43 అంగన్‌వాడీ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు.అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే స్వీకరిస్తామని తెలిపారు. జూలై 6, 2026 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించారు.సంబంధిత అంగన్‌వాడీ కేంద్రం ఉన్న గ్రామం లేదా మున్సిపల్ వార్డుకు చెందిన స్థానిక మహిళలు, ఇంటర్‌మీడియట్ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. జూలై 1, 2026 నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తామని పేర్కొన్నారు.వినికిడి లోపం ఉన్న దివ్యాంగ మహిళలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తుతో పాటు వయస్సు, విద్యార్హత, నివాసం, కులం, దివ్యాంగత, అనాథ ధృవీకరణకు సంబంధించిన పత్రాలను జతపరచాలని సూచించారు.ప్రజావాణిలేదాకార్యాలయాల్లో నేరుగా సమర్పించిన దరఖాస్తులు స్వీకరించబడవని, ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తులు మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైతే నియామక ప్రక్రియను ఏ దశలోనైనా రద్దు చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంటుందని తెలిపారు.

# రైతులకు ధాన్యం డబ్బులు, రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడంలో ప్రభుత్వం విఫలమైంది


**-- చెల్పూరి రాము, సీపీఎం పార్టీ ఇల్లంతకుంట మండల కార్యదర్శి**



**(ఇల్లంతకుంట,** రైతులకు ధాన్యం విక్రయించిన బకాయిలు, రైతు భరోసా నిధులను సకాలంలో వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం పార్టీ ఇల్లంతకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము విమర్శించారు.వ్యవసాయ సీజన్ ప్రారంభమైన సమయంలో రైతులకు అత్యవసరంగా అవసరమైన ఆర్థిక సహాయం అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే ధాన్యం విక్రయించిన రైతులు చెల్లింపుల కోసం ఎదురుచూస్తుండగా, రైతు భరోసా నిధులు కూడా ఖాతాల్లో జమ కాకపోవడం వల్ల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.రైతులు అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నారని, ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే వ్యవసాయం ముందుకు సాగేదెలా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ధాన్యం బకాయిలు, రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రైతుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కురిసిన అకాల వర్షానికి గ్రామపంచాయతీ భవనం మరియు పలు ఇండ్లలోకి నీరు

**శంకరపట్నం**
శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామములో మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి గ్రామపంచాయతీ భవనంలోకి నీళ్లు వచ్చాయి మరియు బీసీ కాలనీ (రజక వాడ )లోని పలు ఇళ్లల్లోకి నీరు కొత్తగట్టులో చీఎ 563 నిర్మాణం అస్తవ్యస్తం చేయడం వల్ల మరియు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ రోజు కురిసిన కొద్దిపాటి వర్షానికి ఇలా జరిగితే మును ముందు కురిసే వర్షాలకు ఎలా అని ప్రజలు చర్చించుకుంటున్నారు ఇలా మును ముందు జరగకుండా మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం వారు ఎన్ హెచ్ హైవే వారితో మాట్లాడి శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోగలరని ప్రజలు అభిప్రాయపడుతున్నారు



# ఎస్ , ఎస్, సి సర్టిఫికెట్లు దొరికితే అందించగలరు

**భూపాలపల్లి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మొగుళ్లపల్లి మండలం,ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన,బండారి కుమారస్వామి, తండ్రి శ్రీరాములు అనే వ్యక్తివి ఆర్టీసీ జాబ్ కోసం సర్టిఫికేట్ వెరిఫికేషన్ నిమిత్తం హైదరాబాద్ వెళ్లి వస్తుండగా, జమ్మికుంట నుండి పరకాల బస్సులో ప్రయాణం చేస్తుండగా మొట్లపల్లి - ఎల్లారెడ్డపల్లె మార్గమధ్యలో పదవ తరగతి ఒరిజినల్ మెమోతో పాటు ఇతర సర్టిఫికెట్స్ కోల్పోవడం జరిగింది.ఎవరికైనా ఈ సర్టిఫికెట్స్ దొరికినచో ఈ మొబైల్ నెంబర్ కు 9959037797 సమాచారం ఇవ్వగలరు లేదా పై అడ్రస్ కు పోస్ట్ ద్వారా పంపించి సహకరించగలరు.

# కిటికీ దారి గుండా ఇంట్లోకి మహిళ ప్రవేశం..?

**-- కుత్బుల్లాపూర్‌లో కలకలం..! కుటుంబం భయాందోళనలో..**

**-- పోలీసుల విచారణకు దారి తీసిన అనుమానాస్పద ఘటన**



**కుత్బుల్లాపూర్ : జూన్ 22 (పీపుల్స్ న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఓ అనుమానాస్పద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఓ మహిళ కిటికీ మార్గంగా ఇంట్లోకి ప్రవేశించినట్లు వెలుగులోకి వచ్చిన సమాచారం స్థానిక ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ఘటనతో బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురవగా, కాలనీవాసులు కూడా అప్రమత్తమయ్యారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, సాధారణంగా మాట్లాడుకుంటున్న సమయంలోనే ఇంటి పరిసరాల్లో అనుమానాస్పద పరిస్థితులు కనిపించాయని, కొద్దిసేపటికే ఓ మహిళ కిటికీ ద్వారా ఇంట్లోకి ప్రవేశించినట్లు గుర్తించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా ఇంట్లోకి రావడం, ఇంటి చుట్టూ అనుమానాస్పదంగా సంచరించడం వంటి పరిణామాలు వారిని తీవ్ర ఆందోళనకు గురి చేశాయి. ఈ ఘటన గురించి తెలుసుకున్న స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరూ ఒంటరిగా ఎదుర్కొనే ప్రయత్నం చేయకూడదని, ముందుగా తమ ప్రాణ భద్రతను కాపాడుకోవాలని సూచిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించినట్లు అనిపిస్తే వెంటనే ఇంటి నుంచి బయటకు వచ్చి సురక్షిత ప్రాంతానికి వెళ్లి పోలీసులకు సమాచారం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. "ఎవరైనా అనధికారంగా ఇంట్లోకి ప్రవేశించడం చట్టపరంగా నేరం. ఇటువంటి సందర్భాల్లో ఆలస్యం చేయకుండా 100 లేదా 112 నంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం తీసుకోవాలి" అని స్థానికులు పేర్కొన్నారు. అలాగే ఘటనకు సంబంధించిన ఆధారాలను భద్రపరచడం, సాధ్యమైనంత వరకు వీడియోలు లేదా ఫోటోలు రికార్డు చేయడం ఉపయోగకరమని సూచించారు. అయితే ఆధారాలు సేకరించే క్రమంలో వ్యక్తిగత భద్రతకు ఎలాంటి ప్రమాదం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ ఘటన నేపథ్యంలో కాలనీల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ప్రతి వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, ఇళ్ల కిటికీలకు బలమైన గ్రిల్స్ అమర్చడం, తలుపులకు నాణ్యమైన తాళాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అదేవిధంగా అనుమానాస్పద కదలికలు కనిపించిన వెంటనే పొరుగువారికి మరియు పోలీసులకు సమాచారం అందించాలని కోరుతున్నారు. అయితే ఈ ఘటన వెనుక అసలు కారణం ఏమిటన్నది ప్రస్తుతం మిస్టరీగా మారింది. ఇది దొంగతన యత్నమా..? వ్యక్తిగత విభేదాలకు సంబంధించిన వ్యవహారమా..? లేక మరేదైనా కోణం ఉందా..? అనే అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఘటనపై దుండిగల్ పోలీసులు సమాచారం సేకరిస్తూ విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.పోలీసుల దర్యాప్తులో పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉండగా, ప్రస్తుతం ఈ ఘటన కుత్బుల్లాపూర్ ప్రాంతంలో హాట్ టాపిక్‌గా మారింది. స్థానికులు మాత్రం భద్రత విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# బాలానగర్ జెడ్పీ హైస్కూల్‌లో డ్రగ్స్‌పై డిక్లరేషన్.. "సే నో టు డ్రగ్స్" అంటూ విద్యార్థుల ప్రతిజ్ఞ!

**-- మాదకద్రవ్యాల మహమ్మారిపై పోలీసుల అవగాహన యుద్ధం**

**-- యువత భవిష్యత్తును కాపాడుకుందాం:**

**-- బాలానగర్ సీఐ నర్సింహా రాజు**



**బాలానగర్ జూన్ 23 ( పీపుల్స్ న్యూస్)**
అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) సందర్భంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా బాలానగర్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులందరితో "సే నో టు డ్రగ్స్" అంటూ ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండటమే కాకుండా, సమాజంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపుని చ్చారు."డ్రగ్స్ ఒక వ్యక్తిని కాదు.. మొత్తం కుటుంబాన్ని నాశనం చేస్తాయి"ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, నేటి సమాజంలోకొందరు యువత మాదకద్రవ్యాల వ్యసనానికి గురై తమ బంగారు భవిష్యత్తును చీకటిలోకి నెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అనే వ్యసనం కేవలం ఒక వ్యక్తి జీవితాన్నే కాదు, అతనిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల భవిష్యత్తును కూడా దెబ్బతీస్తుందని హెచ్చరించారు. నిశ్శబ్దంగా సమాజాన్ని బలహీనపరుస్తున్న మాదకద్రవ్యాల మహమ్మారి డ్రగ్స్ సమస్య ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన సవాలుగా మారిందని, ఇది కేవలం వ్యక్తిగత సమస్య కాదని, సామాజిక మరియు అంతర్జాతీయ సమస్యగా పరిణమించిందని సీఐ పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక, సామాజిక పరంగా కోలుకోలేని నష్టం జరుగుతుందని వివరించారు.సమాచారం ఉంటే వెంటనే డయల్-100కు తెలియజేయండిగంజాయి, డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా ప్రజలు వెంటనే డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వినోద్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ జ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి తమ మద్దతు తెలిపారు.

# గ్రేటర్ హైదరాబాద్‌లో మహానగరంలో ప్లే స్కూళ్ల అక్రమ దందా?

- **అరకొర వసతులు -- అడ్డగోలు ఫీజులు**
- **ప్రభుత్వమే ఉక్కుపాదం మోపాలి:**
- **టీపీసీసీ అధికార ప్రతినిధి మదన్ మోహన్..**



**బాలానగర్ జూన్ 23 ( పీపుల్స్ న్యూస్**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రైవేట్ ప్లే స్కూళ్లు చిన్నారుల విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధికార ప్రతినిధి మదన్ మోహన్ ఆరోపించారు. కనీస వసతులు లేకుండానే భారీ ఫీజులు వసూలు చేస్తూ విద్యా రంగాన్ని దోపిడీ కేంద్రంగా మార్చారని ఆయన విమర్శించారు. గాంధీ భవన్‌లో శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, నగరంలోని అనేక ప్లే స్కూళ్లు రెండు, మూడు గదుల ఇళ్లలోనే నడుస్తున్నాయని, ఫైర్ సేఫ్టీ, సరైన వెంటిలేషన్, ఆట స్థలం వంటి మౌలిక సదుపాయాలు లేకపోయినా యాజమాన్యాలు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయని తెలిపారు.

**-- లక్షల్లో ఫీజులు -- కనీస సదుపాయాలు శూన్యం....**
ప్లే స్కూళ్లలో ట్రైన్డ్ టీచర్లు లేకుండా ఆయాలు, కేర్ టేకర్లతోనే చిన్నారులను చూసుకుంటున్నారని, అయినప్పటికీ ఏడాదికి రూ.1.5 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అడ్మిషన్ ఫీజు, డొనేషన్, యూనిఫాం, పుస్తకాల పేరుతో అదనపు భారం మోపుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బోయినపల్లి సర్కిల్ ప్రకాష్ నగర్ డివిజన్ పరిధిలోని అనేక ప్లే స్కూళ్లు జిల్లా విద్యాశాఖ (డిఈఓ) అనుమతులు లేకుండానే నడుస్తున్నాయని, ఫీజులపై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు.

**-- తల్లిదండ్రుల ఆవేదన**
పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేసి ఫీజులు చెల్లిస్తున్న తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మదన్ మోహన్ తెలిపారు. పలు స్కూళ్లలో సీసీ కెమెరాలు లేకపోవడం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు లేకపోవడం, విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో నిర్లక్ష్యం ఉండటం వల్ల చిన్నారుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని పేర్కొన్నారు. పిల్లల భద్రత, సౌకర్యాల గురించి ప్రశ్నించిన తల్లిదండ్రులను ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ (టీసీ) ఇస్తామని బెదిరిస్తున్న ఘటనలు కూడా చోటు చేసుకుంటు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

**-- కాంగ్రెస్ పార్టీ ఐదు ప్రధాన డిమాండ్లు.....**
ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కింది చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.

1. జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
డీఈఓ, ఆర్‌డీఓ, చైల్డ్ వెల్ఫేర్ అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి హైదరాబాద్‌లోని ప్రతి ప్లే స్కూల్‌ను తనిఖీ చేయాలి.
2. ఫీజుల నియంత్రణ చట్టం
ప్రైవేట్ ప్లే స్కూళ్ల ఫీజులను ప్రభుత్వమే నిర్ణయించేలా చట్టం తీసుకురావాలి. అడ్మిషన్ ఫీజులు, డొనేషన్లను పూర్తిగా నిషేధించాలి.
3. కనీస ప్రమాణాలు తప్పనిసరి
ప్రతి ప్లే స్కూల్‌లో ఆట స్థలం, ఫైర్ సేఫ్టీ వ్యవస్థ, సీసీటీవీ కెమెరాలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉండేలా నిబంధనలు అమలు చేయాలి. పిల్లలు-టీచర్ల నిష్పత్తి 1:15గా ఉండేలా జీవో విడుదల చేయాలి.
4. అనుమతి లేని స్కూళ్లపై కఠిన చర్యలు
నిబంధనలు పాటించని, అనుమతులు లేని ప్లే స్కూళ్లను వెంటనే సీజ్ చేసి యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.
5. 24 గంటల టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్
తల్లిదండ్రుల ఫిర్యాదుల కోసం విద్యాశాఖ ఆధ్వర్యంలో 24ఐ7 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి.

**విద్యా వ్యాపారానికి చెక్ పెట్టాలి**
గత ప్రభుత్వ హయాంలో విద్యా వ్యాపారం విచ్చలవిడిగా పెరిగిందని, అయితే ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టేందుకు కట్టుబడి ఉందని మదన్ మోహన్ పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ద్వారా నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని, అదే సమయంలో చిన్నారుల విద్య పేరుతో జరుగు తున్న దోపిడీని కూడా అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

**-- "పసిపిల్లల చదువు వ్యాపారం కాకూడదు".......**
పసిపిల్లల విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను దోచుకుం టున్న ప్రైవేట్ ప్లే స్కూళ్లపై ప్రభుత్వం వెంటనే ప్రత్యేక డ్రైవ్ నిర్వ హించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బాధిత తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేసింది.

# యాప్‌లో కనిపిస్తేనే యూరియా, లేకుంటే లేదు - పట్టాలేని రైతుల బాధలు పట్టేదెవరికి



**నిజామాబాద్ జిల్లా:** యూరియాను పరిమితికి మించి వినియోగిస్తున్నారని, మరికొన్నిచోట్ల నిల్వలు పక్కదారి పట్టిస్తున్నారనే నెపంతో ప్రభుత్వం గత సంవత్సరం నుంచి 'ఫెర్టిలైజర్ యాప్' వినియోగంలోకి తీసుకొచ్చింది. దీనికోసం ప్రభుత్వం నిపుణుల సూచనలు తీసుకుంది. వారి సూచనలను అనుసరించి ఎకరాకు సీజన్‌కు రెండు బస్తాల చొప్పున బుకింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పించింది. కానీ, భూమి వివరాల నమోదు సమస్యలు, ఫోన్‌పై అవగాహన లేమి, సాంకేతికత ఇబ్బందుల కారణంగా 'యాప్' ద్వారా సకాలంలో యూరియా అందటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ కారణంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా నిత్యం ఎక్కడో ఒక ప్రాంతంలో అయినా రైతులు ఆందోళనలకు దిగుతున్నారు. పైగా పంట విరామ కాలంలో ప్రభుత్వం బుకింగ్ నిలిపివేస్తోంది. దీంతో ఆ సమయంలో ఆరుతడులు వేసే ఉద్యాన రైతులు, పశుగ్రాసం, కూరగాయలు పండించుకునే వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే యూరియాను దశల వారీగా అందించడంతో రైతులకు బస్తాలను తరలించేందుకు రవాణా ఖర్చు భారమౌతోంది.పట్టా మంజూరు కాకపోవడంతో : నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం వాడి గ్రామానికి చెందిన నర్సయ్య, చిన్నసాయిలుకు ముత్తాల కాలం నుంచి వారసత్వంగా ఏడు ఎకరాల భూమి సంక్రమించింది. అయితే వారికి ఐదు ఎకరాల భూమికి మాత్రమే పట్టా ఉంది. దీంతో ఈ భూముల విషయంలో తండ్రి లింబయ్య సర్వే చేయించారు. అయినా వారికి పట్టా మంజూరు కాలేదు. పైగా ఆయన వారసులు పుట్టు మూగవారు. దీంతో అధికారుల చుట్టూ ప్రదక్షిణ చేసినా ఫలితం లేకపోయింది. మిగతా భూమికి సంబంధించిన పట్టా రాలేదు. అయితే వరి సాగు చేసేందుకు వీరికి వానాకాలంలో 21 బస్తాల యూరియా అవసం ఉంటుంది. అయితే, ప్రభుత్వ యాప్ ప్రకారం వీరికి కేవలం పది బస్తాలే తీసుకునే అవకాశం ఉంది.స్మార్ట్‌ఫోన్‌లపై అవగాహన లేకపోవడంతో : ఇందల్‌వాయి మండలానికి చెందిన సాయన్నకు స్మార్ట్‌ఫోన్‌లపై అవగాహన లేదు. దీంతో యూరియా స్టాక్ వచ్చిందనే విషయం తెలియగానే వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) వద్దకో, మీ సేవకో వెళుతుంటారు. అయితే అప్పటికే 'నో స్టాక్' చూపడం జరుగుతోంది.
వారికి ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ : మొత్తం భూమి యాప్‌లో నమోదై, స్మార్ట్‌ఫోన్ వినియోగించి, యాప్ వినియోగంపై అవగాహన ఉన్న రైతులు స్టాక్ పెట్టినట్లు అధికారుల నుంచి సమాచారం అందగానే కావాల్సిన బస్తాలును బుక్ చేసుకుంటున్నారు. 48 గంటల్లో యూరియా అందుకుంటున్నారు. ఇతర మండలాలకు వెళితే రవాణా భారం పడుతుందని గుర్తించిన అధికారులు సొంత మండలానికే బుకింగ్ పరిమితం చేశారు. ఈ విధానాలు అమలు కాలవడంతో డీలర్లు ఎరువుల బస్తాలను పక్కదారి పట్టించే అవకాశాల్లేవు. అయితే యాప్?లోని సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. సెల్‌ఫోన్ వినియోగంపై అవగాహన లేని రైతులను ఉద్దేశించి, పట్టాలేని రైతులకు ప్రత్యామ్నాయంగా పంపిణీ ఎరువులను పంపిణీ చేయాలనే డిమాండ్ చేస్తున్నారు.పాత పాస్ పుస్తకాలుంటే సరి : భూ సమస్యలున్న రైతులు ఏఈవోలను సంప్రదించవచ్చని ఇందల్‌వాయి ఏవో శ్రీకాంత్ తెలిపారు. పాత పాసు పుస్తకాలు ఉన్నవారు కూడా ఏఈవో వద్దకు వెళ్లి ఆయన ద్వారా యాప్‌లో వివరాలు నమోదు చేయించుకోవచ్చని చెప్పారు. భూమి మొత్తం రికార్డులో లేని రైతులు, పంట నాటిన తర్వత ఏఈవో క్షేత్రస్థాయిలో పరిశీలిన చేస్తారని వెల్లడించారు. ఆ వివరాలు అప్‌లోడ్ చేసే వెసులుబాటు ఉందని తెలిపారు.సాంకేతికతపై అవగాహన లేని రైతులు అధికారుల, మీసేవా కేంద్రాలకు వెళ్లి బక్ చేసుకోవాల్సి వస్తున్నందున వీరి కోసం కొంత స్టాక్‌ను ఏఈవోల పరిధిలో హోల్డ్? చేసి పెట్టాలని అభ్యుదయ కర్షకులు ఉన్నతాధికారులకు సూచిస్తున్నారు.

# విద్యార్థులకు అలర్ట్?! - రాష్ట్రవ్యాప్తంగా స్కూల్స్ బంద్‌కు ఏబీవీపీ పిలుపు



విద్యాసంస్థల్లో ఫీజుల పెంపు, మౌలిక వసతుల కొరత సహా విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ జూన్ 23న ఏబీవీపీ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్‌కు అన్నివర్గాల వారు సహకరించాలని విద్యార్థి సంఘం నాయకులు కోరారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీకి అడ్డకట్ట వేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర వ్యాప్త బంద్?కు పిలుపునివ్వడంతో ఇప్పటికే పలు ప్రైవేటు పాఠశాలలు మంగళవారం సెలవు ప్రకటించారు. ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రుల మొబైల్ ఫోన్‌లకు మేసేజ్‌లను పంపించారు. బంద్? కారణంగా పాఠశాలకు రేపు హాలిడే ప్రకటించినట్లుగా మేసేజ్‌లో పేర్కొన్నారు.ఏబీవీపీ ముఖ్యమైన డిమాండ్లు ఇవేప్రైవేటు, కార్పొరేటు స్కూళ్లలో విచ్చల విడిగా ఫీజుల దోపిడీని అరికట్టేందుకు చట్టం తీసుకురావాలి.ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించే విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలిఖాళీగా ఉన్న ఎంఈవో, డీఈవో పోస్టులతో పాటు బోధన, బోధనేతర సిబ్బందిని నియామకాలు చేపట్టాలిప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలి. విద్యార్థులకు వెంటనే యూనిఫార్మ్?లు అందించాలిరాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌ను వెంటనే అమలు చేయాలిప్రైవేటు పాఠశాలల మేనేజ్ మెంట్ల ఆధ్వర్యంలో నడుస్తున్న బుక్స్?, యూనిఫార్మ్? అమ్మకాలు నిషేధించాలిఎంఈపీ 2020 అమలు చేయాలివిద్యాశాఖ కమిషనర్? కార్యాలయాన్ని ముట్టడించిన ఏఐఎస్‌ఫ్ : పాఠశాల విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ లక్డీకపూల్?లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ఇవాళ ఏఐఎస్‌ఎఫ్ ముట్టడించింది. ర్యాలీగా వచ్చిన నాయకులు కార్యాలయం ముందు బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కార్యాలయంలోనికి వెళ్లేందుకు యత్నించిన ఏఐఎస్‌ఎఫ్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు ఆందోళన కారులకు తోపులాట, వాగ్వాదం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు తగ్గిస్తామని చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసి సర్కారు పాఠశాలలను మరింత అభివృద్ధి చేయాలని కోరారు. తెలంగాణలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించే చర్యలు చేపట్టాలని కోరారు. విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మంగళవారం,
జూన్ 23, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
6

# భారత్‌కు అమెరికా మరో రక్షణ సహకారం అపాచీ, 777 హోవిట్జర్ల నిర్వహణకు ఆమోదం



**న్యూ ఢిల్లీ :** భారత్‌కు రక్షణ రంగంలో మరో కీలక సహ కారాన్ని అందించేందుకు అమెరికా ముందుకొచ్చింది. భారత సైన్యం వినియోగిస్తున్న అపాచీ యుద్ధ హెలికాప్టర్లు, ఎం777ఏ2 అల్ట్రా–లైట్ హోవిట్జర్లకు అవసరమైన నిర్వహణ, సాంకేతిక సహాయం, విడిభాగాల సరఫరా, శిక్షణ సేవలను అందించనుంది. అందుకోసం మొత్తం 482.2 మిలియన్ డాలర్ల విలువైన సహాయ ప్యాకేజీని అందించనున్నట్లు అమెరికా అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రతిపాదిత ఒప్పందానికి సంబంధించి అమెరికా ప్రభుత్వం కాంగ్రెస్‌కు అధికారిక సమాచారాన్ని అందించింది. అమెరికా విదేశీ సైనిక విక్రయాల (ఎఫ్ఎంఎస్) కార్యక్రమాన్ని నిర్వహించే డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ (డీఎస్‌సీఏ) జూన్ 17న ఈ సర్వీసులకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది. గత నెల మే 18నే అమెరికా విదేశాంగ శాఖ భారతదేశానికి ఈ సేవలను అందించేందుకు కాంగ్రెస్‌కు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించింది. దీంతో భారత్ అమ్ములపొదిలోని కీలక ఆయుధాల నిర్వహణ, లాజిస్టిక్స్, శిక్షణ, సాంకేతిక సాయం వంటి వాటికి ఇబ్బంది ఉండదు.ఎం777 హోవిట్జర్లకు 230 మిలియన్ డాలర్ల మద్దతుప్రస్తుతం భారత సైన్యం ఎం777ఏ2 అల్ట్రా– లైట్ హోవిట్జర్లను విస్తృతంగా వినియోగిస్తోంది. ముఖ్యంగా పర్వత ప్రాంతాల్లో వేగంగా మోహరించగల సామర్థ్యం ఉండటం వల్ల ఇవి వ్యూహాత్మకంగా కీలకంగా మారాయి. ఈ హోవిట్జర్లకు సంబంధించిన నిర్వహణ, విడిభాగాల, సరఫరా, మరమ్మతులు, సాంకేతిక సాయం, శిక్షణ, ఫీల్డ్ సర్వీస్? ప్రతినిధుల సేవలు, లాజిస్టిక్స్? మద్దతు వంటివి అందిచనుంది. వాటి కోసం సుమారు 230 మిలియన్ డాలర్ల విలువైన సహాయ ప్యాకేజీని అమెరికా ప్రతిపాదించింది. ఈ కార్యక్రమానికి బ్రిటన్‌లోని కుంబ్రియాలో ఉన్న బీఏఈ సిస్టమ్స్ ప్రధాన కాంట్రాక్టర్‌గా వ్యవహరించనుంది.అపాచీ హెలికాప్టర్లకు 198.2 మిలియన్ డాలర్లుప్రస్తుతం భారత్ సైన్యం, వైమానిక దళం ఏహెచ్–64ఈ అపాటీ హెలికాప్టర్లను వినియోగిస్తున్నాయి. ఇవి ప్రపంచంలోని అత్యాధునిక దాడి హెలికాప్టర్లలో ఒకటిగా గుర్తింపు పొందాయి. లక్ష్యాలను కచ్చితంగా ధ్వంసం చేయడం, యుద్ధభూమిలో సైన్యానికి మద్దతు అందించడం వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నాయి. ఈ హెలికాప్టర్లకు అవసరమైన దీర్ఘకాలిక నిర్వహణ, ఇంజినీరింగ్ సేవలు, సాంకేతిక సాయం, లాజిస్టిక్స్? మద్ద తు, సిబ్బందికి శిక్షణ, సాంకేతిక ప్రతాలు వంటి సేవల కోసం 198.2 మిలియన్ డాలర్ల ప్యాకే జీని అమెరికా ప్రతిపాదించింది. ఈ ఒప్పం దంలో అమెరికాకు చెందిన బోయింగ్ కంపెనీ, లాక్‌హీడ్ మార్టిన్ సంస్థలు ప్రధాన కాంట్రాక్టర్లుగా వ్యవహరించనున్నాయి.భారత్–అమెరికా వ్యూహాత్మక బంధం మరింత బలోపేతంఈ ప్రతిపాదిత ఒప్పందం ద్వారా భారత్?తో వ్యూహాత్మక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని అమెరికా రక్షణ శాఖ పేర్కొంది. ఇండో– పసిఫిక్ ప్రాంతం, దక్షిణాసియాలో రాజకీయ స్థిరత్వం, శాంతి, ఆర్థిక అభివృద్ధికి భారత్ కీలక భాగస్వామిగా కొనసాగుతోందని అమెరికా అభిప్రాయపడింది. భారత్ రక్షణ సామర్థ్యాలను పెంపొందించడంలో ఈ సహాయ ప్యాకేజీ కీలక పాత్ర పోషిస్తుందని అమెరికా తెలిపింది. ప్రస్తుతం, భవిష్యత్?లో ఎదురయ్యే భద్రతా సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని తెలిపింది. ఈ ప్రతిపాదిత సేవలు ప్రాంతీయ సైనిక సమతుల్యతను మార్చవని అమెరికా స్పష్టం చేసింది. అలాగే అమెరికా రక్షణ సన్నద్ధతపై కూడా ఎటువంటి ప్రతికూల ప్రభావం ఉండదని పేర్కొంది. భారత సాయుధ దళాలు ఈ సేవలు, పరికరాలను సమర్థంగా వినియోగించగలవని అమెరికా విశ్వాసం వ్యక్తం చేసింది. ఇటీవలి సంవత్సరాల్లో భారత్–అమెరికా రక్షణ సంబంధాలు వేగంగా విస్తరించాయి. అధునాతన యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, ఫిరంగులు, సముద్ర భద్రతా వ్యవస్థల కొనుగోళ్లతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, సంయుక్త విన్యాసాలు, సమాచార భాగస్వామ్యంలోనూ సన్నిహితంగా పనిచేస్తున్నాయి.

# సభలో 'డీకే-డీకే' నినాదాలు.. కాంగ్రెస్ కార్యకర్తలపై మండిపడ్డ ఖర్గే



**బెంగళూరు:** కాంగ్రెస్ కార్యకర్తలపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. సభలో 'డీకే–డీకే' అని నినాదాలు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. 'నోరు మూసుకోండి, పనికిమాలిన వాళ్లు' అని మందలించారు. () ఆదివారం కర్ణాటక కాంగ్రెస్ కొత్త రాష్ట్ర అధ్యక్షుడిగా బీకే హరిప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మలికార్జున్ ఖర్గే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌కు మద్దతుగా కార్యకర్తలు పైకి లేచి 'డీకే–డీకే' అని నినాదాలు చేశారు.కాగా, మల్లికార్జున్ ఖర్గే దీనిపై తీవ్ర అసహనానికి గురయ్యారు. ఇది పార్టీ కార్యక్రమం అని, ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదని వారికి గుర్తు చేశారు. 'నోరు మూసుకొని కూర్చోండి. దేశమంతా మీ చేతుల్లోనే ఉన్నట్లు ప్రవర్తిస్తున్నారు. పనికిమాలి న వాళ్లు' అని ఆయన మండిపడ్డారు. 'గుర్తుంచుకోండి.. పార్టీకి క్రమశిక్షణ ఎప్పుడూ అవసరం. ఇక్కడ ఎవరైతే అరుస్తున్నారో, వారి దృశ్యాలు రికార్డవుతాయి. వాటిని పరిశీలించిన తర్వాత నేను క్రమశిక్షణా చర్యలు తీసుకుంటా' అని అన్నారు.మరోవైపు ఖర్గే వ్యాఖ్యల నేపథ్య ంలో సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో సీఎం డీకే శివకుమార్ పార్టీ కార్యకర్తలను శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. ఆయన పైకి లేచి నిశ్శబ్దంగా కూర్చోవాలని కార్యకర్తలకు సైగ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# అయోధ్య నిధుల కేసు అత్యవసర విచారణకు తిరస్కరించిన అలహాబాద్ హైకోర్టు




**లక్నో:** అయోధ్య రామాలయ నిర్మాణం కోసం సేకరించిన నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ అంశంపై విచారణ చేపట్టాలని అలహాబాద్ హైకోర్టులో పిల్ వేశారు. అయితే తక్షణమే ఈ కేసులో విచారణ అవసరం లేదని అలహాబాద్ హైకోర్టుకు చెందిన జస్టిస్ పంకజ్ భాటియా, అమితాబ్ కుమారి రాయ్‌తో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. ఇప్పటికే కోర్టులో చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మిగితా కేసులను పక్కన పెట్టి, రామాలయ నిధుల కేసును విచారణ చేపట్టాల్సిన అవసరం లేదని కోర్టు చెప్పింది. ఈ కేసులో అత్యవసర పరిస్థితి ఏమీలేదని కోర్టు వెల్లడించింది.లక్నో బెంచ్ ముందు సుమారు 529 కొత్త కేసులు ఉన్నాయి. దాంట్లో అయోధ్య కేసు 393 సీరియల్ నెంబర్‌గా ఉంది. లక్నో బెంచ్ చాలా కేసులను డీల్ చేస్తోందని, ఇప్పుడు అయోధ్య కేసును త్వరితగతిన విచారించాల్సిన అవసరం లేదని కోర్టు పేర్కొన్నది. అయోధ్య ఆలయం నిర్మాణం కోసం సేకరించిన విరాళాలను దుర్వినియోగం చేసిన కేసులో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టిందని అలహాబాద్ హైకోర్టు బెంచ్ పేర్కొన్నది. రామాలయ నిధుల దుర్వినియోగంపై వ్యక్తిగత విచారణ చేపట్టాలని పిటీషనర్ మోహిత్ అశోక్ డిమాండ్ చేశారు. కాగ్(కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) ద్వారా ఆ అంశాన్ని ఆడిట్ చేయించాలని కోరారు.

# శిందే వర్గంలో ఆరుగురు UBT ఎంపీల విలీనానికి టైమ్ ఫిక్స్- మహారాష్ట్ర మంత్రి ప్రకటన



**మహారాష్ట్ర :** శివసేన ఉద్ధవ్ వర్గం నేతల తిరుగుబాటు నేపథ్యంలో శివసేన నేత, మహారాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్నాయిక్ కీలక ప్రకటన చేశారు. ఖదీ సేనకు చెందిన ఆరుగురు రెబెల్ ఎంపీలు ఏక్‌నాథ్ షిందే నేతృత్వంలోని వర్గంలో సోమవారం చేరబోతున్నారని వెల్లడించారు. ఫలితంగా పార్లమెంటులో తమ పార్టీ బలం గణనీయంగా పెరుగుతుందని వివరించారు. ఇప్పటికే ఖదీ సేన రెబెల్ ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌కు లేఖ సమర్పించారని కూడా ఆయన తెలిపారు. 'సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆరుగురు ఎంపీలు అధికారికంగా శివసేనలో చేరనున్నారు. దీనివల్ల మా ఎంపీల సంఖ్య 7 నుంచి 13కి పెరుగుతుంది. ఇది శివసేన బలాన్ని గణనీయంగా పెంచుతుంది. ఆపరేషన్ టైగర్ ఏడాది పొడవునా 365 రోజులు కొనసాగుతుంది. బాలాసాహెబ్ ఠాక్రే సిద్ధాంతాలను అనుసరించే ఆరుగురు ఎంపీలు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు శివసేనలో చేరుతున్నారు. వారు ఇప్పటికే లోక్‌సభ స్పీకర్‌కు లేఖ సమర్పించారు. మేము వారికి స్వాగతం పలుకుతున్నాం. అటు సంజయ్ రౌత్‌కు మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఎందుకంటే ఆయన వల్లే మొదటగా ఎమ్మెల్యేలు మా పార్టీలో చేరారు. ఇప్పుడు ఆరుగురు ఎంపీలు కూడా చేరుతున్నారు."ఎంపీల పార్టీ మార్పు గురించి తనకు అధికారిక సమాచారం లేదని శివసేన మీజ డాక్టర్ మనీషా కయాండే చెప్పారు. "ఎవరూ రెబెల్స్ కాదు. వారు శివసేనలో చేరుతున్న 'శివ సైనికులు'. దీని గురించి నాకు ఎటువంటి అధికారిక సమాచారం లేదు. ఏక్‌నాథ్ షిందే కచ్చితంగా దీనిని స్వాగతించారు. ఆదివారం ఓమ్రాజే నింబాల్కర్ తన వైఖరిని స్పష్టం చేశారు. ఇతర ఎంపీలు కూడా తమ నియోజకవర్గ ప్రజలను కలిశారు. సోమవారం ఏదైనా శుభవార్త రావచ్చు." అని ఆమె అన్నారు.అందువల్లే పార్టీని వీడుతున్నా : రెబెల్ ఎంపీమరోవైపు సోమవారం పార్టీని వీడుతున్నట్లు శివసేన ( అష్టికర్ ప్రకటించారు. అయితే పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రేపై తనకు ఎలాంటి అసంతృప్తి లేదని ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసిన వీడియోలో స్పష్టం చేశారు. పార్లమెంటరీ పార్టీ సమావేశాని కి హాజరుకాకపోవడం వల్ల తమపై చూపిన అవిశ్వాసం, వాడిన కఠినమైన భాష కారణం గానే పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. కాగా, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నారం టూ నగేశ్ పాటిల్? కుమారుడు కృష్ణ అష్టికర్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. ఆరుగురు ఎంపీలు దుమ్మాఅంతకుముందు జూన్ 18న దిల్లీలో జరిగిన శివసేన ఖదీ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి 9మంది ఎంపీల్లో అరవింద్ సావంత్, అనిల్ దేశాయ్, రాజాభావూ వాజేలతో పాటు పార్టీకి చెందిన ఏకైక రాజ్యసభ ఎంపీ సంజయ్ రౌత్ మాత్రమే హాజరయ్యారు. విప్ జారీ చేసినప్పటికీ ఆరుగురు రెబెల్ ఎంపీలు నగేష్ ఆష్టికర్, సంజయ్ జాదవ్, సంజయ్ దేశ్‌ముఖ్, సంజయ్ దినపాటిల్, ఓంప్రకాష్ రాజేనింబాల్కర్, భావూసాహెబ్ వాక్‌చౌరేలు సమావేశానికి దూరంగా ఉన్నారు. వారంతా తమను ఏక్‌నాథ్ శిందే సారథ్యంలోని శివసేనలో విలీనం చేయాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఓ లేఖ రాశారు. తాజాగా ఆ పార్టీలో వీలినం కానున్నట్లు తెలిపారు.బీజేపీపై ఆదిత్య ఠాక్రే ఫైర్శివసేన ( UBT) ఎంపీల తిరుగుబాటు నేపథ్యంలో ఆ పార్టీ నేత ఆదిత్య ఠాక్రే బీజేపీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. పార్లమెంటులో సాధించే లక్ష్యంతోనే శివసేన ( UBT) ఎంపీలు, ఎమ్మెల్యేలను బీజేపీ విడదీస్తోందని ఆరోపించారు. "బాబాసాహెబ్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలనే ఉద్దేశంతోనే వారు మా ఎంపీలు, ఎమ్మెల్యేలను విడదీస్తున్నారు. 2024 ఎన్నికల్లో ఓటర్లు వారిని అడ్డుకున్నారు. దాంతో వారికి కేవలం 240 మంది ఎంపీలు మాత్రమే దక్కారు. కానీ ఇప్పుడు పార్టీలను చీల్చడం ద్వారా వారు మళ్లీ అదే ప్రయత్నం చేస్తున్నారు. రాజ్యాంగాన్ని మార్చడమే వారి ప్రధాన లక్ష్యం. వీరంతా వీహూ మిత్రపక్షాల సహకారంతో శివసేన (ఖదీ) అభ్యర్థులుగా ఎన్నికయ్యారు. కానీ ఇప్పుడు ప్రజల తీర్పుకు విరుద్ధంగా అధికార

# పాక్ ఐఎస్ఐ స్లీపర్ సెల్ సభ్యుడు ఛత్తీస్‌గఢ్‌లో అరెస్ట్ చేసిన పోలీసులు




**ఛత్తీస్‌గఢ్:** పాకిస్థాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐకి చెందిన స్లీపర్ సెల్ సభ్యుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని పంజాబ్‌కు చెందిన సేవక్ సింగ్ (23)గా గుర్తించారు. సేవక్ సింగ్ మొబైల్ కాల్ రికార్డులను పోలీసులు పరిశీలించగా, అనుమానాస్పద నంబర్లతో వీడియో కాల్స్, వాట్సాప్ చాటింగ్ జరిపినట్లు తేలింది. దీంతో పాక్ ఐఎస్ఐతో సంబంధం ఉన్న ఈ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంపంజాబ్‌లోని తర్న్ తారన్ జిల్లాకు చెందిన సేవక్ సింగ్ గత నాలుగు నెలలుగా అకల్తారా నగరంలోని మినీ మాతా చౌక్‌లోని రాజీవ్ కేడియాకు చెందిన ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఒక బంధువు ద్వారా జేఎస్‌డబ్ల్యూ పవర్ కంపెనీలో ఉద్యోగం పొందాడు. ఆ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. జాంజ్‌గిర్ చంపాలో నేరాల పెరుగుదల, ఇతర రాష్ట్రాల నుంచి కార్మికుల రాక దృష్ట్యా అద్దెదారుల వివరాలను ధ్రువీకరించాలని ఎస్పీ విజయ్ కుమార్ పాండే స్థానిక పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. పోలీసుల సోదాల్లో బయటపడ్డ నిజంఈ క్రమంలో అకల్తారా పోలీసులు సేవక్ సింగ్ ఉంటున్న అద్దె ఇంటికి వెళ్లారు. అతడి వివరాలను కోరారు. అప్పుడు సేవక్ సింగ్ ప్రవర్తన అనుమానాస్పదంగా అనిపించడంతో పోలీసులు అతడి మొబైల్ ఫోన్‌ను పరిశీలించారు. ఆ మొబైల్‌తో నిందితుడు అనుమానాస్పద నంబర్లతో వీడియో కాల్స్, వాట్సాప్ చాటింగ్ జరిపినట్లు వెల్లడైంది. ఈ కాల్ రికార్డులు, వీడియో సంభాషణల ఆధారంగా సేవక్ సింగ్ ఐఎస్ఐ స్లీపర్ సెల్ సభ్యుడని పోలీసులు గుర్తించి, వెంటనే అతడి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. అలాగే ఈ అరెస్ట్ గురించి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్)కు సమాచారం ఇచ్చారు.విచారణలో విస్తుపోయే నిజాలుసేవక్ సింగ్ మొబైల్ ఫోన్‌లో ఐఎస్ఐకి సంబంధించిన అనేక కీలక వివరాలు పోలీసులకు లభించాయి. దీంతో పోలీసులు అతడ్ని మరింతగా ప్రశ్నించారు. అప్పుడు పోలీసులతో కీలక విషయాలు పంచుకున్నాడు సేవక్ సింగ్. సోషల్ మీడియాలో ఐఎస్ఐ వీడియోలు చూసిన తర్వాత ఒక నంబర్‌కు తన వివరాలు పంపానని చెప్పాడు. ఆ తర్వాత తనకు రూ.20,000 అందిందని వెల్లడించాడు. డబ్బు పంపిన వ్యక్తి తనను ప్రస్తుత లొకేషన్, ఆ ప్రాంతానికి సంబంధించిన వీడియోను పంపమని కోరాడని స్పష్టం చేశాడు. అప్పుడు తాను బిలాస్‌పూర్ జిల్లాలోని ఎన్‌టీపీసీ ప్లాంట్, జేఎస్‌డబ్ల్యూ పవర్ కంపెనీకి సంబంధించిన లొకేషన్ వివరాలు, వీడియోలను పంపానని చెప్పాడు.

# ఖతార్ సహజవాయువు కేంద్రం వద్ద పేలుడు.. 54 మందికి గాయాలు, 18 మంది మిస్సింగ్



**దోహా:** ఖతార్‌లోని కీలకమైన సహజవాయువు కేంద్రం వద్ద ఆదివారం రాత్రి భారీ పేలుడు( ఘటన జరిగింది. ఆ క్షేత్రంపై ఇటీవల ఇరాన్ బాంబు దాడి చేసింది. అయితే ఆ కేంద్రంలో మళ్లీ ఆపరేషన్స్ ప్రారంభించేందుకు వర్కర్లు ప్రయత్నించారు. ఆ సమయంలో పేలుడు జరిగింది. ఆ ప్రమాదంలో 54 మంది గాయపడ్డారు. మరో 18 మంది మిస్సింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. రాస్ లాఫన్ పారిశ్రామిక వాడలో పేలుడు ఘటన సంభవించింది. ఆ ఘటన వల్ల ప్రపంచ ఇంధన మార్కెట్‌లో మరింత ఆందోళనకర వాతావరణం నెలకొన్నది. సహజవాయువుల ఉత్పత్తిలో ప్రపంచ వ్యాప్తంగా ఖతార్ నెంబర్ వన్ స్థానంలో ఉన్నది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో.. అయితే ఇటీవల ఖతార్ తన ఉత్పత్తిని తగ్గించుకున్నది. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు ప్రారంభమైన నేపథ్యంలో.. ఎగుమతి టర్మినల్‌ను పునర్ ప్రారంభించాలని ఖతార్ భావించారు. అయితే ఆదివారం పని జరుగుతున్న సమయంలో భారీ పేలుడు ఘటన జరిగింది. ఆ దేశ ప్రభుత్వానికి చెందిన బార్జన్ గ్యాస్ సప్లై కేంద్రంలో ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. ఏ మేరకు నష్టం జరిగిందో ఇంకా అధికారులు అంచనా వేయలేదు.బార్జన్ ప్లాంట్‌లో ప్రతి రోజు సుమారు 1.4 బిలియన్ క్యూబిక్ ఫీట్ల గ్యాస్‌ను అమ్మే సామర్థ్యం ఉన్నది. రాస్ లాఫన్ పారిశ్రామిక వాడపై గత మార్చిలో ఓ ఇరాన్ మిస్సైల్ ఢీకొన్నది.దీంతో ఖతార్ అక్కడ ఉత్పత్తి ఆపేసింది.

# చికాగోలో కాల్పుల ఘటనలు.. ఏడుగురు మృతి, 38 మందికి గాయాలు



**చికాగో:** అమెరికాలోని చికాగోలో ఇటీవల కాల్పుల ఘటనలు) చోటుచేసుకున్నాయి. శుక్రవారం నుంచి జరిగిన ఆ ఘటనల్లో సుమారు ఏడు మంది మృతిచెందారు. మరో 38 మంది గాయపడ్డారు. అమెరికాలో అతిపెద్ద మూడవ నగరమైన చికాగోలు జరుగుతున్న హింసాత్మక ఘటన పట్ల అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. ఆ సిటీలో మిలిటరీని ప్రవేశపెట్టేందుకు ఆయన ఆలోచిస్తున్నట్లు తెలిసింది. సిటీలో సుమారు 20కు పైగా ప్రదేశాల్లో కాల్పుల ఘటనలు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. ఓ ప్రదేశంలో సామూహిక కాల్పుల ఘటన జరిగింది. అక్కడ 12 మంది గాయపడ్డారు. ఓ ఎస్‌యూవీ నుంచి వ్యక్తి గన్‌తో ఫైరింగ్ చేశాడు. చికాగోలో పరిస్థితి అదుపు తప్పడంతో అక్కడ ఆందోళనకరంగా మారింది. చికాగోను సురక్షిత నగరంగా మార్చగలనని తన ట్రుత్ సోషల్ పోస్టులో ట్రంప్ పేర్కొన్నారు.

# సీఎం విజయ్ బర్త్‌డే స్పెషల్ శిశువులకు బంగారు ఉంగరాల కానుక



**చెన్నై:** తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త అధ్యాయా నికి శ్రీకారం చుడుతున్న ముఖ్యమంత్రి, తమి ళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత దళపతి విజ య్ పుట్టినరోజు వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘన ంగా నిర్వహిస్తున్నారు. అభిమానులు, పార్టీ శ్రేణులు భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు, అన్న దానాలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ తమ అభిమాన నాయకుడి జన్మదినాన్ని ప్రత్యేకంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా తూత్తుకుడి జిల్లాలో చోటుచేసుకున్న ఓ వినూత్న కార్యక్రమం అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యమంత్రి విజయ్ పుట్టినరోజు నాడే జన్మించిన నవజాత శిశువులకు బంగారు ఉంగరాలను బహూకరించడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జూన్ 22 ముఖ్యమంత్రి విజయ్ జన్మదినం రోజున తూత్తుకుడి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మొత్తం ఆరుగురు శిశువులు జన్మించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి శ్రీనాథ్ వెంటనే ఆసుపత్రికి చేరుకుని తల్లులు, శిశువుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి విజయ్ పుట్టినరోజు సందర్భంగా ఆ ఆరుగురు నవజాత శిశువులకు ప్రత్యేకంగా తయారు చేయించిన బంగారు ఉంగరాలను మంత్రి స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమం ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంది. తమ పిల్లలు ముఖ్యమంత్రి విజయ్ పుట్టినరోజు నాడే జన్మించడం, అదే సమయంలో ప్రభుత్వ మంత్రి చేతుల మీదుగా బంగారు కానుక అందుకోవడం పట్ల ఆయా కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో అభిమానులు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.దళపతి విజయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని తమిళనాడు వ్యాప్తంగా టీవీకే కార్యకర్తలు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అన్నదానాలు, రక్తదాన ాపంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. తూత్తుకుడిలో నవజాత శిశువులకు బంగారు ఉంగరాలు అందజేసిన ఈ కార్యక్రమం మాత్రం విజయ్ అభిమానుల ప్రత్యే కమైన అభిమానానికి నిదర్శనంగా నిలిచింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఆందోళన !


ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఆందోళన నెలకొంది. చినుకు పడడమే కష్టంగా మారింది. నైరుత ప్రవేశించినా చుక్కనీరు చిక్కలేదు. భూములు తడవలేదు. వ్యవసాయం పూర్తిగా పడకేసింది. నదులు నోరెళ్లబెట్టాయి. భూగర్భజలాలు అడుగంటాయి. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే సాగు ఎలా ఉన్నా తాగునీటికి తీవ్ర కటకట ఏర్పడేలా ఉంది. కృష్ణా,గోదావరి నదులు వట్టిపోయాయా అన్నట్లుగా మారాయి. ఈ పాటికి గోదావరిలో ఎగువ నుంచి నీరు వచ్చేది. దీంతో సాగు సాగేదెలా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే రైతుల కోణంలో చూస్తే పరిస్థితి అంత సులభంగా కనిపించడం లేదు. గతంలో కొన్ని ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్ అనిశ్చితి, ధరల హెచ్చుతగ్గులు, కనీస మద్దతు ధర అమలులో ఎదురైన సమస్యలు రైతుల్లో సందేహాలను పెంచుతున్నాయి. వరికి ఉన్న మార్కెట్ భరోసా ఇతర పంటలకు లేదనే భావన రైతుల్లో కనిపిస్తోంది. వ్యవసాయం కేవలం రైతు కుటుంబానికే పరిమితం కాకుండా వ్యవసాయ కూలీలు, యంత్రాల యజమానులు, రవాణా రంగం, గ్రామీణ ఉపాధితో ముడిపడి ఉండటంతో పంటల ఎంపికపై తీసుకునే నిర్ణయాలు విస్తృత ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని వాతావరణ శాఖ తెలియచేస్తోంది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఈ పరిస్థితులు కనిపించడం వల్ల వ్యవసాయ రంగం, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ జీవనోపాధులపై ప్రభావం ఎంత మేరకు ఉంటుందన్న చర్చ సాగుతోంది. అయితే వాతావరణ పరిస్థితులు నిరంతరం మారుతుంటాయని, రాబోయే రోజుల్లో వర్షాల పరిస్థితిలో మెరుగుదల సంభవించే అవకాశాన్ని కూడా కొట్టిపారేయలేమని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ రైతాంగం ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మృగశిర కార్తెతో పాటు ఖరీఫ్ సీజన్‌పై ఆశలు పెట్టుకుంది. జూన్ తొలి వారం నుంచే నాగలి పట్టి, నారుమళ్లు పోసి, విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. అయితే సాధారణంగా కనిపించే నైరుతి వర్షపాత చురుకుదనం ఈసారి అనేక ప్రాంతాల్లో కనిపించకపోవడంతో వ్యవసాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవు తోంది. వాతావరణ నిపుణులు, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న విశ్లేషణల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నది. వాతావరణ మార్పుల కారణంగా నైరుతి రుతుపవనాల పురోగతిపై ప్రభావం చూపుతున్నాయి. భారత వాతావరణ శాఖకు సంబంధించిన గణాంకాలను ఉటంకిస్తూ ప్రచురితమైన నివేదికల ప్రకారం, వ్యాప్తంగా సుమారు 64 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. దేశంలోని పలు రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణలోనూ వర్షాల పురోగతిపై రైతులు, వ్యవసాయ నిపుణులు, నీటివనరుల ప్రణాళికాధికారులు దృష్టి సారిస్తున్నారు. జిల్లాల వారీగా, మండలాల వారీగా పరిస్థితులు భిన్నంగా ఉండే అవకాశం ఉన్నందున స్థానిక గణాంకాలను నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉంది. వర్షపాతం ఆలస్య మవడం వల్ల సాగు పనుల షెడ్యూల్, విత్తనాల వినియోగం, నీటి అవసరాలు, వ్యవసాయ పెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రకృతి ప్రభావంతో పాటు జల నిర్వహణ సామర్థ్యం, నీటి నిల్వల వినియోగం, సాగునీటి ప్రణాళికలు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో చర్చకు వస్తున్నాయి. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని మౌలిక వసతుల సమర్థ వినియోగం, రిజర్వాయర్ల నిర్వహణ, నీటి పంపిణీ వ్యవస్థల మెరుగుదల వంటి అంశాలు కూడా చర్చలో ఉన్నాయి. అయితే ఈ అంశాలపై సాంకేతిక, ఆర్థిక, పరిపాలనా కోణాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం



ఉంది. ప్రస్తుత పరిస్థితి ఒకవైపు వాతావరణ ప్రభావాన్ని గుర్తు చేస్తే, మరోవైపు నీటి వనరుల దీర్ఘకాలిక నిర్వహణ ఎంత కీలకమో కూడా స్పష్టం చేస్తోంది.

వర్షాలు ఆలస్యమవడం, సాధారణ స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు కొత్తవి కావు. అయితే వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు ప్రణాళిక, శాస్త్రీయ వ్యవసాయం, సమర్థవంతమైన జల నిర్వహణ మరింత కీలకంగా మారాయి. ప్రభుత్వం, వాతావరణ నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. రైతులకు సమయానుకూల సమాచారం, పంటలపై శాస్త్రీయ మార్గదర్శకాలు, నీటి వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలు రాబోయే రోజుల్లో కీలకపాత్ర పోషించనున్నాయి. ప్రకృతి సవాళ్లను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాకపోయినా, వాటి ప్రభావాన్ని తగ్గించే ముందస్తు చర్యలు మాత్రం మన చేతుల్లోనే ఉన్నాయి.

అందుకే ఆందోళన కంటే అప్రమత్తతకు, విమర్శల కంటే కార్యాచరణకు, నిరాశ కంటే ముందుచూపుకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. నీటి లభ్యతపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పొద్దుతిరుగుడు, పత్తి, మొక్కజొన్న, ఉల్లి వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ప్రభుత్వం సూచిస్తోంది. పరిమిత నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ సూచనలు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.



## ఖతార్ గ్యాస్ క్షేత్రంలో భారీ పేలుడు

### - 54మందికి తీవ్ర గాయాలు..18మంది ఆచూకీ గల్లంతు


**ఖతార్,జూన్22:** ప్రపంచ గ్యాస్ వాణిజ్యానికి ఆయువుపట్టు వంటి ఖతార్ రస్ లఫాన్ క్షేత్రంలో బర్జాన్ ప్లాంట్‌లో ఆదివారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 54 మంది గాయపడగా.. 18మంది జాడ గల్లంతైంది. ఈ పేలుడుతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అయితే పేలుడుకు గల కారణాలు తెలియాల్సి ఉంది. అలాగే ప్రాణనష్టంపై వివరాలు అందాల్సి ఉంది. వాస్తవానికి ఇరాన్-అమెరికా యుద్ధం వేళ ఐఆర్‌జీసీ దళాలు ఈ గ్యాస్ క్షేత్రాన్ని లక్ష్యంగా చేసుకొని భారీగా దాడులు చేశాయి. దీంతో గ్యాస్ ప్లాంట్ దెబ్బతిని భారీగా ఉత్పత్తి సామర్థ్యం పడిపోయింది. కొన్నాళ్ల క్రితమే ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు తగ్గు ముఖం పట్టడంతో గ్యాస్ ఉత్పత్తి తిరిగి ప్రారంభించేందుకు ఖతార్ చర్యలు చేపట్టింది. ఖతార్ రాజధాని దోహాకు ఈశాన్యంగా 80 కిలోమీటర్ల దూరంలో పర్షియన్ గల్ఫ్ తీరంలో రస్ లఫాన్ నగరం ఉంది. భౌగోళికంగా వ్యూహాత్మక ప్రదేశంలో ఉండటంతో ఇది ఆసియా, ఐరోపా ఎగుమతులకు అత్యంత అనువైన ప్రదేశం. ఇక్కడి నుంచి గ్యాస్ దాదాపు 30 దేశాలకు పైగా ఎగుమతి అవుతోంది. వీటిల్లో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన జపాన్, దక్షిణ కొరియా, భారత్, ఐరోపా సమాఖ్య, చైనా వంటి దేశాలు ఉన్నాయి. భారత ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో ఖతార్ నుంచి 40-47శాతం వరకు హర్మూజ్ జలసంధి దాటుకొని వస్తున్నాయి. ఈ గ్యాస్ క్షేత్రాన్ని ఖతార్ ఎనర్జీనే నిర్వహిస్తుంది. భారత్-ఖతార్ మధ్య 2024లో 78 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందం జరిగింది. దీని ప్రకారం 2028 నుంచి 20 ఏళ్లపాటు ఏటా 7.5 మిలియన్ టన్నుల ఎల్ఎన్‌జీ సరఫరా చేయాల్సి ఉంటుంది. ఖతార్ ఎల్ఎన్‌జీ భారత్‌లో విద్యుత్తు, ఎరువుల ఉత్పత్తి, పరిశ్రమలు, గృహోపయోగానికి చాలా కీలకం. అమెరికా, ఆఫ్రికాతో పోల్చుకొంటే ఇక్కడి నుంచి భారత్‌కు గ్యాస్ తరలించడం చాలా చౌక.

## సింధుజలాలపై అవసరమైతే యుద్ధం

### భారత్‌తో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధం

### పాక్ రక్షణ మంత్రి ఖవాజా ప్రేలాపనలు

**ఇస్లామాబాద్,జూన్22:** సింధు జలాల కోసం అవసరమైతే భారత్‌తో యుద్ధం చేస్తామని పాక్ ప్రగల్భాలు పలికింది. సింధు జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గేది లేదని భారత్ స్పష్టం చేసిన నేపథ్యంలో, పాకిస్థాన్ రక్షణమంత్రి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. భారత్ చర్యలు తమ నీటి సరఫరాకు ముప్పు కలిగిస్తున్నాయని, అవసరమైతే ఆ దేశంపై యుద్ధానికి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తాజాగా హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం సింధు జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఉగ్రవాదానికి పూర్తిగా, విశ్వసనీయంగా అడ్డుకట్ట వేయకపోతే ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని భారత్ తేల్చి చెప్పింది. కాగా, పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని తగ్గించే లేదా అడ్డుకునే ప్రయత్నాలు జరిగితే అది జాతీయ భద్రతా సమస్యగా మారుతుందని ఆసిఫ్ అన్నారు. పాక్ ఆర్థిక వ్యవస్థ, కోట్లాది మంది ప్రజల జీవనాధారం సింధు నదీ వ్యవస్థపై ఆధారపడి ఉందని ఆసిఫ్ అన్నారు. ఈ నేపథ్యంలో నీటి హక్కులను కాపాడుకునేందుకు అన్ని మార్గాలనూ ఉపయోగిస్తామని, అవసరమైతే యుద్ధం వరకు వెళ్లడానికి కూడా వెనుకాడబోమని ఆసిఫ్ హెచ్చరించారు. సింధు జలాల ఒప్పందం 1960లో కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం సింధు నదీ వ్యవస్థలోని ఆరు నదులను భారత్, పాకిస్థాన్‌కు సమానంగా కేటాయించారు. ఒప్పందం ప్రకారం రావి, బియాస్, స్లటెజ్ నదులపై భారత్‌కు హక్కులుంటాయి. సింధు, జీలం, చీనాబ్ నదులపై పాకిస్థాన్‌కు హక్కులుంటాయి. అలాగే పాకిస్థాన్‌కు కేటాయించిన మూడు నదులపై కూడా భారత్‌కు కొన్ని పరిమిత హక్కులు ఉన్నాయి. పాక్‌కు కేటాయించిన నదులపై భారత్ జలవిద్యుత్ ప్రాజెక్టులు నిర్మించుకోవచ్చు. తాగునీరు, గృహ అవసరాలకు నీటిని వినియోగించుకోవచ్చు. అలాగే పరిమిత స్థాయిలో సాగునీటికి కూడా ఉపయోగించు కోవచ్చు. అయితే నదుల ప్రవాహాన్ని పూర్తిగా అడ్డుకునే హక్కు భారత్‌కు లేదు. ఇటీవలి ఉగ్రవాద ఘటనల తర్వాత భారత్ ఈ ఒప్పంద అమలును నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఉగ్రవాదానికి మద్దతు కొనసాగితే పాత విధానంలో ఒప్పందం కొనసాగదని భారత్ స్పష్టం చేసింది. ఇటీవలి కాలంలో చీనాబ్, జీలం నదులపై కొన్ని ప్రాజెక్టులు నిర్మిస్తోంది. ఈ నిర్మాణాలపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.



## మాస్కోపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్

### - డ్రోన్‌లతో వరుస దాడులతో రష్యా ఉక్కికిబిక్కిరి



**మాస్కో,జూన్22:**రష్యాపై ఉక్రెయిన్ భీకర దాడులు కొనసాగిస్తోంది. మాస్కో, దాని పరిసరాల ప్రాంతాలే లక్ష్యంగా ఆదివారం వందల డ్రోన్లతో విరుచుకుపడింది. వాటిలో దాదాపు 60 డ్రోన్లను కూల్చేసినట్లు రష్యా ఎయిర్ డిఫెన్స్ అధికారులు వెల్లడించారు. దాడుల నేపథ్యంలో నగరంలోని నాలుగు విమానాశ్రయాలు మూతపడ్డాయి. క్రిమియాపై కూడా ఉక్రెయిన్ దాడులకు పాల్పడుతుండడంతో అదనపు భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా క్రిమియాలో సోమవారం జరగాల్సిన అన్ని బహిరంగ కార్యక్రమాలను అధికారులు రద్దు చేశారు. సాధ్యమైనంత వరకు విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు.. ఇంధన సదుపాయాలు, చమురు శుద్ధి కేంద్రాలపై కీవ్ దాడులు చేయడంతో క్రిమియా ప్రాంతంలో ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం నెలకొంది. దీంతో నగరవ్యాప్తంగా ఉన్న పెట్రోల్ స్టేషన్లలో ప్రజలకు, ప్రభుత్వేతర సంస్థలకు ఇంధన విక్రయాలను నిలిపివేశారు. విరామం ఇవ్వకుండా ఉక్రెయిన్ ప్రతిరోజూ వందల డ్రోన్‌లతో విరుచుకు పడుతుండడంతో మాస్కో ఉక్కిరిబిక్కిరవుతోంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌లోని దక్షిణ ఒడెసా ప్రాంతంపై రష్యా చేసిన ప్రతిదాడుల్లో ఒకరు మరణించగా.. ముగ్గురు గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడుల్లో పలు వాహనాలు ధ్వంసమవ్వగా.. ఇంధన నిల్వ ట్యాంకులలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.

## అమెరికాకు షాకిచ్చిన చైనా



### - పలు రక్షణ కంపెనీలపై ఆంక్షలు

**బీజింగ్,జూన్22:**అమెరికాకు చెందిన 10 సైనిక సంబంధిత కంపెనీలపై చైనా ఆంక్షలు విధించింది. ఆయా కంపెనీలకు పౌర-మిలిటరీ వినియోగ వస్తువుల ఎగుమతిని నిషేధిస్తున్నట్లు తెలిపింది. వీటిల్లో రేథియాన్, లాక్‌హీడ్ మార్టిన్ వంటి ప్రముఖ సంస్థలు ఉన్నాయి. అగ్రరాజ్యం ఇటీవల తమ రక్షణ రంగ కాంట్రాక్టుల్లో చైనా టెక్ కంపెనీలను నిషేధించిన నేపథ్యంలో బీజింగ్ ఈ చర్యలు చేపట్టింది. దీంతో పాటు అమెరికాకు చెందిన 46 కంపెనీల నుంచి ఉత్పత్తులు కొనుగోలు చేయకుండా తమ ప్రభుత్వ రంగ సంస్థలను నిరోధించనున్నట్లు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతే కాకుండా ఇతర దేశాలు చైనా నుంచి కొనుగోలు చేసిన వస్తువులను.. ఆంక్షలకు గురైన అమెరికా కంపెనీలకు బదిలీ చేయడాన్ని నిషేధిస్తున్నట్లు తెలిపింది. చైనా సైన్యంతో సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తూ.. అలీబాబా, బైడూ సహా పలు టెక్ కంపెనీలపై ఈ నెల ఆరంభంలో అమెరికా రక్షణ శాఖ నిషేధం విధించింది. ఇకపై ఆయా కంపెనీలు అగ్రరాజ్య సైనిక కాంట్రాక్టులను పొందలేవని తెలిపింది. ఈ ఏడాది మే నెలలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయిన ట్రంప్.. ఇరు దేశాల మధ్య పరస్పర వాణిజ్య సహకారంపై అంగీకారానికి వచ్చారు. అయితే, నెల తిరక్కుండానే బీజింగ్ కంపెనీ లపై అగ్రరాజ్యం ఆంక్షలు విధించడం గమనార్హం. దీంతో బీజింగ్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది.

మంగళవారం, జూన్ 23, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# వైశాఖంలో అన్నవరం కల్యాణం ఎందుకంత ప్రత్యేకం? ఒక్కసారి దర్శిస్తే సకల శుభాలు, ఐశ్వర్యం ప్రాప్తి!

తెలంగాణలోని మరకత శివలింగం- ఒక్కసారి దర్శిస్తే వ్యాధులు మటుమాయం!
ద్వాదశ జ్యోతిర్లింగాల్లో వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని దర్శిస్తే వ్యాధులు దూరమవుతాయని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని పోలిన శివలింగం తెలంగాణలోని చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. పూర్తిగా మరకతంతో తయారైన ఈ సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. ఇంతకూ ఈ పవిత్ర క్షేత్రం ఎక్కడుంది? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో చూద్దాం.
మరకత సోమేశ్వర స్వామి ఆలయం ఎక్కడుంది?పరమేశ్వరుడు తన భక్తులను అనుగ్రహించేందుకు ద్వాదశ జ్యోతిర్లింగ రూపాల్లో వెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే విశ్వాసం ఉంది. పర్లి వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రంతో మెరిసే మరకత శివలింగం తెలంగాణలో చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ మరకత సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే యని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయం విశిష్టత, స్థల పురాణం గురించి తెలుసుకుందాం.



### చందిప్ప క్షేత్రం చరిత్ర

సాధారణంగా శివలింగం పార్థివ లింగం, స్ఫటిక లింగం, సైకత లింగం వంటి అనేక రూపాల్లో దర్శనమిస్తుంది. వాటిలో మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. ఇలాంటి అరుదైన మరకత లింగం కొలువై ఉన్న చందిప్ప క్షేత్రానికి దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది. ముచుకుంద నది ఒడ్డున ఉన్న ఈ పవిత్ర స్థలంలో క్రీ.శ. 1076--1126 మధ్య పశ్చిమ చాళుక్య రాజు ఆరో విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. క్రీ.శ. 1101 కార్తిక శుద్ధ పంచమి గురువారం ఈ క్షేత్రంలో మరకత శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించినట్లు ఆలయంలో లభ్యమైన శాసనాల ద్వారా తెలుస్తోంది.

### ఆలయ జీర్ణోద్ధరణ

11వ శతాబ్దం నాటి ఈ ప్రాచీన ఆలయం కాలక్రమంలో శిథిలావస్థకు చేరుకుంది. ఆ పరిస్థితుల్లో సుమారు పదిహేను సంవత్సరాల క్రితం కొందరు భక్తులు పూనుకుని మరకత సోమలింగేశ్వర స్వామికి నూతన గర్భగుడిని నిర్మించి ఆలయాన్ని పునరుద్ధరించారు.

### ఆలయ విశేషాలు

చందిప్ప సోమలింగేశ్వర స్వామి క్షేత్రంలో గర్భాలయంలో శివుని మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది.

ఆరోగ్యాన్ని అందించే మరెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే కత సోమేశ్వరుడు
పర్లి వైద్యనాథ జ్యోతిర్లింగానికి, చందిప్ప మరకత లింగానికి దగ్గర పోలికలు ఉన్నాయని ఆలయ పండితులు చెబుతారు. చందిప్ప శివయ్యను దర్శించి భక్తితో పూజిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం.

### క్షేత్రపాలకుడిగా కాలభైరవుడు

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయానికి కాలభైరవుడు క్షేత్ర పాలకుడిగా వ్యవహరిస్తున్నాడు. సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న కాలభైరవుడు ఆలయాన్ని వెయ్యి కళ్లతో రక్షిస్తాడని నమ్మకం. ఆదివారం కాలభైరవ స్వామిని పూజిస్తే సమస్త గ్రహ దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే శివుని కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి సర్ప రూపంలో ఆలయ ప్రాంగణంలో సంచరిస్తాడని ప్రతీతి.

### సోమేశ్వర స్వామికి సూర్యాభిషేకం

2007లో శివరాత్రి సందర్భంగా సోమేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్న సమయంలో తొలిసారిగా శివలింగంపై పడిన సూర్యకిరణాలు పరావర్తనం కావడంతో స్వామి లింగం మరకత లింగమని గుర్తించారు. ఆనాటి నుంచి ఈ ఆలయానికి బహుళ ప్రాచుర్యం లభించింది. అప్పటి నుంచి భక్తుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందసాగింది.

### పూజోత్సవాలు

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజూ త్రికాల పూజలు, అభిషేకాలు, త్రిసంధ్య హారతులు విశేషంగా జరుగుతాయి. ప్రతి సోమవారం విశేష పూజలు జరుగుతాయి. శ్రావణం, కార్తిక మాసాల్లో ప్రత్యేక పూజలు, మహాశివరాత్రి వేడుకలు కూడా ఈ క్షేత్రంలో ఘనంగా నిర్వహిస్తారు.

దర్శన ఫలం
చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రంలో వెలసిన శివయ్యను దర్శిస్తే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని విశ్వాసం.

### ఎలా చేరుకోవాలి?

హైదరాబాద్‌కు సుమారు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుంది. మనం కూడా చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శిద్దాం. ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం.
**ఓం నమః శివాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# జుట్టు సమస్యలకు "మునగాకు"! - ఎలా ఉపయోగించాలో తెలుసా?



జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే కుదుళ్లు దృఢంగా ఉండాలి. ఇందుకోసం పోషకాహారం తీసుకోవడం, సహజసిద్ధమైన హెయిర్? ప్యాక్స్ వేసుకుంటుంటారు చాలామంది. అయితే, ఈ జాబితాలో మునగాకు పొడిని కూడా చేర్చుకోమని నిపుణులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో దీన్ని కూరల్లో భాగం చేసుకోమంటున్నారు. అలాగే, ఈ పొడితో హెయిర్ ప్యాక్స్ లేదా మాస్కులు వేసుకోమని సూచిస్తున్నారు. దీనివల్ల కుదుళ్లు ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని చెబుతున్నారు. మరి,
జిడ్డుదనం దూరం : కుదుళ్లు జిడ్డుగా మారడం వల్ల దురద, చుండ్రు వంటి సమస్యలొస్తాయం టున్నారు నిపుణులు. ఇవి జుట్టు రాలడానికి కారణమవుతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో మునగాకు పొడి వీటికి విరుగుడుగా పని చేస్తుందని పేర్కొంటున్నారు. ఇందులో ఉండే జింక్ అనేది కుదుళ్లలోని నూనె గ్రంథులు విడుదల చేసే సీబమ్?ను క్రమబద్ధీకరిస్తుందని తెలియజేస్తున్నారు. తద్వారా కుదుళ్లు తేమగా ఉండటంతో పాటు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుందట. కురులు ప్రకాశవంతంగానూ కనిపించేలా చేస్తాయంటున్నారు.
"సరిపోదా శనివారం" - నీలి మేఘమాలవో, నీలాల తారవో!దురుద రాకుండా : కొంతమందికి కుదుళ్లలో దురద, పొక్కుల్లా ఏర్పడడం వంటి సమస్యలు వస్తుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి వారు మునగాకు పొడితో తయారు చేసిన హెయిర్ మాస్కులు ఉపయోగించడం.. ఈ పొడిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మునగాకు పొడిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు కుదుళ్లలోని ఆయా సమస్యల్ని దూరం చేయడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయంటున్నారు.ఒత్తిడిని తగ్గిస్తాయి : శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ చర్మ ఆరోగ్యంపైనే కాదు.. కుదుళ్లపైనా ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే, వీటితో పోరాడే గుణాలున్న మునగాకు పొడిని మనం తీసుకునే ఆహారం, పాటించే బ్యూటీ రొటీన్?లో భాగం చేసుకోమని సూచిస్తున్నారు. ఈ పొడిలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి అనేవి ఫ్రీ రాడికల్స్?తో పోరాడి ఒత్తిడిని తగ్గిస్తాయని తెలియజేస్తున్నారు.
ప్రకాశవంతంగా : జుట్టు ఒత్తుగా పెరగడమే కాదు.. ప్రకాశవంతంగా ఉన్నప్పుడే దాని అందం ఇనుమడిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మునగాకులోని బెహెనిక్ ఆమ్లం ఈ పనుల్ని సమర్థంగా నిర్వర్తిస్తుందని పేర్కొంటున్నారు. ఎందుకంటే, ఈ ఆమ్లం జుట్టుకు సహజసిద్ధమైన కండిషనర్?లా పనిచేస్తుందని పేర్కొంటున్నారు. తద్వారా ఆశించిన ఫలితాన్ని పొందచ్చట.
కుదుళ్లు దృఢంగా : కుదుళ్లు ఆరోగ్యంగా, దృఢంగా ఉన్నప్పుడే జుట్టు ఒత్తుగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

# ఆటో దూకుడు- ఈ ఏడాది చిన్న కార్లదే హవా!



ఏప్రిల్ 2026 ముగియడంతో, కార్ల తయారీ సంస్థలు తమ విక్రయ గణాంకాలను విడుదల చేశాయి. హ్యుందాయ్, టాటా, మహీంద్రా, కియా సానుకూల రీతిలో కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించాయి. గత నెలలో, దాదాపు అన్ని కార్ల బ్రాండ్లు 2026 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే అమ్మకాలలో గణనీయమైన వార్షిక వృద్ధిని నమోదు చేశాయి. దేశీయ మార్కెట్‌లో టాటా మోటార్స్, మహీంద్రా వరుసగా రెండవ, మూడవ స్థానాలను పటిష్టంగా నిలబెట్టుకున్నాయి. అయితే హ్యుందాయ్ ఈ నెలలో ఇప్పటివరకు తన అత్యుత్తమ ప్రదర్శనతో మహీంద్రాతో ఉన్న అంతరాన్ని తగ్గించుకుంది. మరోవైపు కియా ఇండియా ఏప్రిల్ నెలలో రెండవ తరం కియా సెల్టోస్, సోనెట్‌లకు లభించిన భారీ డిమాండ్?తో కంపెనీ చరిత్రలోనే అత్యధిక హోల్‌సేల్ విక్రయ గణాంకాలను నమోదు చేసింది. 1. మారుతి సుజుకి అమ్మకాలు: మొదట మారుతి సుజుకి గురించి మాట్లాడుకుంటే, ఏప్రిల్ 2026లో కంపెనీ దేశీయంగా 187,704 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. ఇది సుజుకి చరిత్రలోనే అత్యధిక నెలవారీ అమ్మకాలు. హ్యాచ్‌బ్యాక్‌లు, సెడాన్‌లు, ూఖఎల వంటి వైవిధ్యభరితమైన వాహనాల శ్రేణితో ఈ కార్ల తయారీ సంస్థ విక్రయాల పరంగా మార్కెట్‌లో తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది.కంపెనీకి కాంపాక్ట్, మిడ్-సైజ్ సెగ్మెంట్ అమ్మకాలు 80,659 యూనిట్లుగా ఉన్నాయి. అదే సమయంలో మారుతి "ఆల్టో ఖ10", "వాగన్‌ఆర్", "హ-ప్రెస్సో" వంటి చిన్న కార్లు 16,066 యూనిట్ల విక్రయాలకు దోహదపడ్డాయి. మరోవైపు, ఈ నెలలో మారుతి ఇ-విటారా కూడా 2,006 యూనిట్ల విక్రయాలను నమోదు చేసింది. ఇందులో దాదాపు 85 శాతం అమ్మకాలు దాని పెద్ద 61ఎెఔష్ట బ్యాటరీతో కూడిన వేరియంట్ నుంచే వచ్చాయి. 2. టాటా మోటార్స్ అమ్మకాలు: దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ విషయానికి వస్తే, ఏప్రిల్ 2026లో ఈ సంస్థ తన రెండవ స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ సమయంలో కంపెనీ వాహన అమ్మకాల్లో గతేడాదితో పోలిస్తే (ఎమ్మతీ-శీఅ-ఎమ్మతీ) 30.5 శాతం వృద్ధి నమోదైంది. ఏప్రిల్ 2025లో 45,199 యూనిట్లుగా ఉన్న అమ్మకాలు ఇప్పుడు దానెక్సాన్, పంచ్ వంటి మోడళ్లకు ఉన్న బలమైన డిమాండ్?తో టాటా మోటార్స్ అమ్మకాలు మరింత ఊపందుకుంటున్నాయి. ఈ మోడలో మొత్తం జుం (ఎలక్ట్రిక్ వాహనాల) విక్రయాలు 9,150 యూనిట్లుగా నమోదయ్యాయి. 3. మహీంద్రా ు మహీంద్రా అమ్మకాలు: ఏప్రిల్ 2025లో విక్రయించిన 52,330 యూనిట్లతో పోలిస్తే, ఏప్రిల్ 2026లో మహీంద్రా ు మహీంద్రా 56,331 యూనిట్ల దేశీయ అమ్మకాలను నమోదు చేసింది. ఇది గతేడాదితో పోలిస్తే 8 శాతం పెరుగుదలను సూచిస్తుంది. అయితే మార్చి 2026లో విక్రయించిన 60,272 యూనిట్లతో పోలిస్తే, కంపెనీ అమ్మకాలు 6.5 శాతం తగ్గాయి.కంపెనీ గత నెలలోనూ తన మూడో స్థానాన్ని నిలబెట్టుకుంది. టాటా మోటార్స్‌తో దాని అంతరం స్వల్పంగానే ఉంది. దీంతో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న తీవ్రమైన పోటీ యథాతథంగా కొనసాగుతోంది. ఈ సంస్థ విక్రయాల వృద్ధికి ప్రధానంగా దాని ూఖఎ శ్రేణి ఊతమిస్తోంది. ఇందులో మహీంద్రా స్కార్పియో, థార్, శఖఎ రేంజ్ వంటి మోడళ్లు అమ్మకాలను ముందుకు తీసుకెళ్తున్నాయి. 4. హ్యుందాయ్ మోటార్స్ అమ్మకాలు: దక్షిణ కొరియా వాహన తయారీ సంస్థ హ్యుందాయ్, ఏప్రిల్ 2026లో దేశీయంగా 51,902 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసి, తన నాలుగవ స్థానాన్ని నిలబెట్టుకుంది. హ్యుందాయ్ క్రెటా, వెన్యూ, ఎక్స్టర్ వంటి కీలక మోడళ్లు కంపెనీ అమ్మకాల గణాంకాలలో కీలక పాత్ర పోషించాయి. అంతేకాకుండా, హ్యుందాయ్ గ్రాండ్ ఱ10 నియోస్, ఱ20 వంటి హ్యాచ్‌బ్యాక్‌లకు ఉన్న గిరాకీ కూడా స్థిరంగా కొనసాగింది.
గత నెలలో, హ్యుందాయ్ వెన్యూ అద్భుతమైన పెర్ఫార్మెన్స్?ను కనబరిచింది. 12,420 యూనిట్లతో హ్యుందాయ్ చరిత్రలోనే అత్యధిక నెలవారీ దేశీయ అమ్మకాలను నమోదు చేసింది. ప్రధానంగా ఈ మోడల్ ఇటీవల పొందిన 5-స్టార్ భారత్ చీజూూ భద్రతా రేటింగ్ కారణంగానే ఇది సాధ్యమైందని హ్యుందాయ్ మోటార్ పేర్కొంది. 5. టయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్: టయోటా అమ్మకాల గణాంకాలను క్లావిస్ కూడా మొత్తం విక్రయాలను పెంపొందించడంలో తన వంతు తోడ్పాటును కొనసాగించింది.

# కోటి జన్మల పుణ్యఫలం అందించే దక్షిణ కాశీ- కడపలోని ఈ మహిమాన్విత శివక్షేత్రం గురించి తెలుసా?





: తనను ఆశ్రయించిన భక్తుల పాపాలు పోగొట్టి ముక్తిని ప్రసాదించే పరమేశ్వరుడు వెలసిన ఎన్నో క్షేత్రాలు పుణ్యక్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. మన సనాతన ధర్మం సర్వాధార చైతన్యమే శివుడిని అంటోంది. సాలెపురుగు, సర్పం, ఏనుగు వంటి మూగజీవాలకు కూడా మోక్షాన్ని ప్రసాదించి శివుడు భోళాశంకరుడయ్యాడు. ఈ సకల చరాచర సృష్టి మొత్తం పరమేశ్వరుడు వ్యాపించి ఉన్నాడు. అజ్ఞానంతో మనమే శంకరుని ఉనికి కనిపెట్టలేక ఆలయాలు నిర్మించి పూజోత్సవాలు జరుపుకుంటున్నాం. అందుకే తన భక్తుల కోసం శివుడు అనేక ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసాడు.

### దక్షిణ కాశీ ఈ క్షేత్రం

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రం కడప జిల్లా పులివెందుల సమీపంలోని లింగాల మండల పార్నపల్లెలో వెలసి ఉంది. దక్షిణ కాశీగా పేరొందిన ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు కొలువై పూజలందుకుంటున్నాడు. సాధారణంగా శివుని ఆలయాలు తూర్పు ముఖంగా ఉంటాయి. కానీ కోన మల్లేశ్వరం క్షేత్రంలో మాత్రం శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి ఉన్నాడు. ఈ క్షేత్రంలో శివలింగాన్ని కణ్వమహర్షి ప్రతిష్ఠించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

### స్థల పురాణం

పురాణాల ప్రకారం ఈ ప్రదేశంలో కణ్వమహర్షి శివలింగాన్ని ప్రతిష్ఠించి తపస్సు చేసినట్లుగా తెలుస్తోంది. సీతారామలక్ష్మణులు కూడా తమ వనవాస ప్రాంతంలో ఈ క్షేత్రాన్ని దర్శించి పూజలు జరిపినట్లుగా తెలుస్తోంది. కాలక్రమేణా పాండవుల మనవడు, పరీక్షిత్తు మహారాజు కుమారుడైన జనమేజయుడు కోన మల్లేశ్వరం ఆలయాన్ని నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణాన్ని అనుసరించి స్పష్టం అవుతోంది.

### మునులు తపస్సు చేసిన పుణ్య ప్రదేశం

పూర్వం ఒకానొకసారి ఐదుగురు మునీశ్వరులు తూర్పు నుంచి పడమర వైపుకు ప్రవహించే నదీ తీరంలో తపస్సు చేయాలని భావించి కాలినడకన తిరుమల నుంచి బయల్దేరారు. కడప జిల్లా గండి క్షేత్రం వద్ద పాపాఘ్ని నది తూర్పు నుంచి పడమరకు ప్రవహిస్తుండడంతో వారు ఆ నదీ తీరంలో తపస్సు చేసుకుంటూ అక్కడే ఉన్నారు.

'కోన' కు చేరుకున్న మునీశ్వరులు కాలక్రమేణా జనసంచారం పెరగడంతో మునీశ్వరులు అక్కడ నుంచి కాలిబాటన బయలుదేరి 'కోన' ప్రదేశానికి చేరుకున్నారు. ఆ మునీశ్వరులు ఈ ప్రాంతాన్ని కణ్వమహర్షి, సీతారాములు నడయాడిన పవిత్ర ప్రదేశంగా తమ దివ్యదృష్టితో గుర్తించి అక్కడే తమ తపస్సును కొనసాగించారు.

### శివ సాక్షాత్కారం

ఒకసారి ఆ మునీశ్వరులకు శివుడు స్వప్నంలో దర్శనం ఇస్తాడు. దాంతో ఆ మునులు తత్పురుష, వాయవ్య, అమోఘ, మృత్యుంజయ, అగ్ని జ్యోత్స్న అనే ఐదు విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ విగ్రహాలు నేటికీ అక్కడ దర్శనమిస్తాయి.

### ఆలయ విశేషాలు

గర్భాలయంలో శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి భక్తుల పాలిట కొంగుబంగారమై పూజలందుకుంటున్నాడు. ఆలయ ప్రాంగణంలో చాముండేశ్వరి దేవి, పార్వతి దేవి, హనుమంతుడు, దత్తాత్రేయ స్వామి వంటి దేవీ దేవతల ఉపాలయాలున్నాయి. ముందుగా పరమశివుని దర్శించుకున్న అనంతరం భక్తులు ఈ దేవీదేవతలను కూడా దర్శించుకుంటారు.

### పూజోత్సవాలు

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రంలో కార్తిక మాసంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. అలాగే మాఘమాసంలో వచ్చే నాలుగు సోమవారాలు, మహాశివరాత్రి పూజలు వీక్షించడానికి స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.
పరమ పవిత్రం కోనేటి స్నానం
కోన మల్లేశ్వరం క్షేత్రంలో ఉన్న పవిత్ర కోనేటిలో ఉన్న నంది నోటి నుంచి నిత్యం జలప్రవాహం ఉంటుంది. ఈ పవిత్ర కోనేటిలో స్నానం చేసి శివుని దర్శించుకుంటే పంచారామాలు, కాశీ క్షేత్రాన్ని దర్శించిన ఫలితం లభిస్తుందని విశ్వాసం.

### కోటి జన్మల పుణ్యఫలం

కార్తిక మాసం చివరి సోమవారం రోజు మునీశ్వరులు అదృశ్య రూపంలో వచ్చి ఈ కోనేటిలో స్నానం చేసి పరమశివుని పూజిస్తారని విశ్వాసం. అతి ప్రాచీనమైన, మహిమాన్వితమైన ఈ క్షేత్రాన్ని సందర్శించి శివయ్యకు పూజలు జరిపిస్తే విద్యాప్రాప్తి, వివాహం, ఉద్యోగం, రుణ విమోచనం, సంతానప్రాప్తి కలుగుతాయని విశ్వాసం. అసలు ఈ క్షేత్ర దర్శనమే కోటి జన్మల పుణ్యఫలమని భక్తుల విశ్వాసం.

ఈ మహిమాన్వితమైన క్షేత్రాన్ని దర్శించి మనం కూడా శివయ్య అనుగ్రహాన్ని పొందుదాం.

**ఓం నమః శివాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ విషయం.

# చేపూరు గ్రామపంచాయతీలో నిధులు దుర్వినియోగం జరిగాయని కలెక్టర్ కు ఫిర్యాదు

**గుర్రంపోడు, జూన్ 22:** :నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం చేపూరు గ్రామ పంచాయతీలో భారీ ఎత్తున నిధుల దుర్వినియోగం జరుగుతోందని సోమవారం చేపూ రు గ్రామానికి చెందిన నల్లబెట్టి పురుషోత్తం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీకి మంజూరైన రూ. 22,70,000 నిధుల్లో ఇప్పటికే రూ. 2,70,000 డ్రా చేశారని, మిగిలిన రూ. 20,00,000 నిధులను ఎలాంటి గ్రామసభ తీర్మానం లేకుండానే మాజీ సర్పంచ్ కట్టేబోయిన విజయ్, ప్రస్తుత సర్పంచ్ మరేపాక ఈశ్వరమ్మలు కుమ్మక్కై సొంతానికి వాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్థుడు నల్లబెట్టి పురుషోత్తం ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఆయన జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.



గ్రామానికి లక్షలాది రూపాయల నిధులు వస్తున్నా, చేపూర్ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని గ్రామంలో కనీసం వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు చీకట్లోనే మగ్గుతున్నారని తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఉన్నా పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ పరిధిలో మురికి కాలువలు సక్రమంగా తీయించకపోవడంతో డ్రైనేజీ నీరంతా రోడ్లపైనే నిలిచిపోతోంది. దీనివల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయి, గ్రామంలో అంటువ్యాధులు విజృంభిస్తున్నాయని పురుషోత్తం ఆందోళన వ్యక్తం చేశారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, గ్రామ నిధులను పక్కదారి పట్టిస్తున్న మాజీ, ప్రస్తుత సర్పంచ్‌లపై తక్షణమే ఉన్నతాధికారులు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చేపూర్ గ్రామాన్ని సమస్యల నుండి గట్టెక్కించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అవగాహన లేని ఆరోపణలు సర్పంచ్ మారేపాక ఈశ్వరమ్మ ఈ సందర్భంగా సర్పంచ్ మారేపాక ఈశ్వరమ్మ వివరణ ఇస్తూ ఇవి అవగాహన లేని ఆరోపణలు అని కేవలం రాజకీయ లబ్ధి కోసమే కొందరు వ్యక్తులు ఆరోపణలు చేస్తున్నారని మా దగ్గర యం.బి లు అన్ని లెక్కలు సక్రమంగానే ఉన్నాయని వారు అన్నారు

# చేపూరు గ్రామపంచాయతీలో నిధులు దుర్వినియోగం జరిగాయని కలెక్టర్ కు ఫిర్యాదు



**గుర్రంపోడు, జూన్ 22:** :నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం చేపూరు గ్రామ పంచాయతీలో భారీ ఎ త్తున నిధుల దుర్వినియోగం జరుగుతోందని సోమవారం చే పూరు గ్రామానికి చెందిన నల్లబెట్టి పురుషోత్తం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీకి మం జూరైన రూ. 22,70,000 నిధుల్లో ఇప్పటికే రూ. 2,70,000 డ్రా చేశారని, మిగిలిన రూ. 20,00,000 నిధులను ఎలాంటి గ్రామసభ తీర్మానం లేకుండానే మాజీ సర్పంచ్ కట్టేబోయిన విజయ్, ప్రస్తుత సర్పంచ్ మరేపాక ఈశ్వరమ్మలు కుమ్మక్కై సొంతానికి వాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్థుడు నల్లబెట్టి పురుషోత్తం ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఆయన జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.
గ్రామానికి లక్షలాది రూపాయల నిధులు వస్తున్నా, చేపూర్ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని గ్రామంలో కనీసం వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు చీకట్లోనే మగ్గుతున్నారని తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఉన్నా పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ పరిధిలో మురికి కాలువలు సక్రమంగా తీయించకపోవడంతో డ్రైనేజీ నీరంతా రోడ్లపైనే నిలిచిపోతోంది. దీనివల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయి, గ్రామంలో అంటువ్యాధులు విజృంభిస్తున్నాయని పురుషోత్తం ఆందోళన వ్యక్తం చేశారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, గ్రామ నిధులను పక్కదారి పట్టిస్తున్న మాజీ, ప్రస్తుత సర్పంచ్‌లపై తక్షణమే ఉన్నతాధికారులు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చేపూర్ గ్రామాన్ని సమస్యల నుండి గట్టెక్కించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అవగాహన లేని ఆరోపణలు సర్పంచ్ మారేపాక ఈశ్వరమ్మ ఈ సందర్భంగా సర్పంచ్ మారేపాక ఈశ్వరమ్మ వివరణ ఇస్తూ ఇవి అవగాహన లేని ఆరోపణలు అని కేవలం రాజకీయ లబ్ధి కోసమే కొందరు వ్యక్తులు ఆరోపణలు చేస్తున్నారని మా దగ్గర యం.బి లు అన్ని లెక్కలు సక్రమంగానే ఉన్నాయని వారు అన్నారు.

# స్వయంగా చేతిలో ప్రత్యక్షమైన బి- ఫాతిమామ్మ

**– మొహరం ఐదవ రోజు,పీరీల మహిమ ప్రత్యక్ష దర్శనం, రాజేందర్ కి బి ఫాతిమా సవారీ**



**కొమరంభీమ్ ఆసిఫాబాద్,:జూన్ 22, :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం రాజారం గ్రామపంచాయతీలో కొలువై ఉన్న పీరీలు ఎంతో మహిమగలవి. మొహర్రం ఐదవ రోజు సాక్షాత్తుగా చేతిలో బి– ఫాతిమా అమ్మ దర్శనమిచ్చింది. వివరాల్లోకి వెళితే బాల్దారాపు. రాజేందర్ /భర్త బానయ్య అనే వ్యక్తికి నాలుగు సంవత్సరాలుగా బి ఫాతిమా అమ్మ ఒంటిపైకి వచ్చేది. వచ్చిన మొదటి సంవత్సరంలోనే బి ఫాతిమా అమ్మ సవారి వచ్చిన రాజేందర్ పూనకం వచ్చి మన పీరీల కొట్టం నుండి రెండు కిలోమీటర్ల దూరంలో పోచమ్మ చెరువు ఉంది. ఆ చెరువులో బి ఫాతిమా సవారి ఉంది. సగం దూరం వస్తే నేను వస్తాను అని ఒంటిపైకి వచ్చిన బి ఫాతిమామ్మ సవారి వచ్చిన రాజేందర్ తెలియజేశారు. కానీ ముస్లిం పెద్దలు, జనాలు ఎవరు నమ్మలేదు. ఇలా మూడు సంవత్సరాలు గడిచాయి. ఈ సంవత్సరం మొహర్రం 5వ రోజు మళ్లీ రాజేందర్ కి బి ఫాతిమా సవారి వచ్చి నేను నీ చేతిలో స్వయంగా వచ్చి ప్రత్యక్షమవుతాను అని సవారి వచ్చిన రాజేందర్ చెప్పాడు. అయితే ప్రతి సంవత్సరం ఈ విధంగానే చెప్తున్నాడు ఒకసారి ఇతని మాటలు నమ్మి చూద్దామని ముస్లిం పెద్దలు, గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామస్తులు అందరూ కలిసి పీర్ల కొట్టం నుండి డప్పులు, భాజలతో కిలోమీటర్ దూరం వరకు ముస్లిం పెద్దలు ప్రజలు తండోపతండాలుగా బయలు దేరారు. ఊహించుకొని విధంగా మార్గమధ్యలో సవారి వచ్చిన రాజేందర్ ఆగి తన చేతిలో స్వయంగా బి ఫాతిమా సవారి ప్రత్యక్షమైంది. ఇది చూసిన జనాలు ఆశ్చర్యానికి గురయ్యారు. ముస్లిం పెద్దలు జనాలు చేతిలో నుండి తీయడం ఇంతవరకు చూడలేదని ఈ అదృశ్య భాగ్యాన్ని మాకు కలగజేసినందుకు బి ఫాతిమా అమ్మకి చేతులెత్తి మొక్కారు. సాక్షాత్తుగా దేవుడు ఉన్నాడు అనడానికి నిలువెత్తు నిదర్శనం బి ఫాతిమా అమ్మ దర్శన భాగ్యమని జనాలు కొనియాడారు. మా రాజారం గ్రామపంచాయతీ ప్రజలు ఎంతో అదృష్టవంతులని అన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**-సాలూరు టౌన్ సిఐ బొమ్మిడి అప్పలనాయుడు**

**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు, జూన్ 22,** భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన "నషా ముక్త్ భారత్ అభియాన్" లో భాగంగా సోమవారం సాలూరు టౌన్ లో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నంకు చెందిన సతీష్ కుమార్ సాంస్కృతిక బృందం పాటలు, డప్పుల ప్రదర్శనలు నిర్వహిస్తూ విద్యార్థులు, యువత, ప్రజలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం శ్రీ సత్యసాయి కళా శాల, బొసుబొమ్మ జంక్షన్ వద్ద నిర్వహించారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, యువత భవిష్యత్తుపై వాటి ప్రభా వం, కుటుంబాలు, సమాజంపై కలిగే దుష్పరిణామాల గురించి



సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రజలకు వివరించారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. తమ పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగం గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమం పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు ఇంకా ఏఎస్పీ శ్రీమతి మనీషా రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈగిల్ బృందం, పోలీసు సిబ్బంది, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, యువత, ప్రజలు పాల్గొని మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

సాలూరు టౌన్ పోలీసులు మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి ఉన్నారని, ప్రజలందరూ పోలీసులకు సహకరించి సమాజాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దాలని కోరారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

- **ఫీజ్ రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి**




**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 22,** ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి. రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌తో ముడిపడి ఉన్న ఫీజు రీయిం బర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని డిమా ండ్ చేస్తున్నారూ .గత,ప్రస్తుత విద్యా సంవత్సరాలకు సంబంధించి మొత్తం 9 క్వార్టర్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ.6,300 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.అలాగే గత రెండేళ్లుగా రూ.2,200 కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో విద్యార్థుల ఫీజుల బకాయిలు మొత్తం రూ.10,700 కోట్లకు చేరుకున్నాయి.అయినప్పటికీ 2026–27 బడ్జెట్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి కేవలం రూ.2,766 కోట్లు మాత్రమే కేటాయించడం ఆందోళన కలిగించే విషయం అని అన్నారు.ప్రతి సంవత్సరం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి కనీసం రూ.3,900 కోట్లు కేటాయించాలి.విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి ఆయన కోరారు.గతంలో వసతి దీవెన పథకం ద్వారా ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు,ఇంజినీరింగ్, మెడిసిన్,డిగ్రీ విద్యార్థులకు రూ.20 వేలు అందించారు. అయితే ప్రస్తుతం బడ్జెట్ రిలీజ్ ఆర్డర్‌లో రూ.1,200 కోట్లు కేటాయించి కేవలం రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేయడం వల్ల విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోంది అన్నారు.రాష్ట్రంలోని సుమారు 11 లక్షల మంది ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, మెడిసిన్ విద్యార్థులను ఫీజు పథకానికి దూరం చేసే విధానాలను ప్రభుత్వం వెంటనే మార్చాలి.విద్యార్థుల హక్కులను కాపాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.


# పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో నూతన వచ్చిన ఎస్సై కి సన్మానం



**ఓదెల : జూన్ 22 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి గ్రామ పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ సనత్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ నాయకులు. కార్యక్రమంలో బీజేవైఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్, బీజేపీ సీనియర్ నాయకులు పులి కొమరయ్య,సదన్ కుమార్,జీలకుంట గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ అగ్గి శ్రీనివాస్ గౌడ్,గొడుగు బిక్షపతి యాదవ్,భూషణవేణి సత్యనారాయణ,శ్రీను తదితరులు పాల్గొనారు.


# అభయహస్తం పథకంలో ఉద్యమకారులకు సంక్షేమ పథకాలు మంజూరు కొరకు

- **జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత....**
- **తెలంగాణ ఉద్యమ కారుడు కుమ్మరి లింగయ్య.....**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జూన్ 22,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాబెజ్జూర్ మండలం పరిధిలోని ఉట్స్ సారంగపల్లి (సలుగుపల్లి,)గ్రామస్తులు ఉద్యమకారుడుకుమ్మరి లింగయ్య, తెలంగాణ రాష్ట్ర సాధన కై ఉద్యమంలో 2001నుండి 2014వరకు రాస్తా రోకో, ధర్నాలు, వంటవార్పు మానవహారం, రాష్ట్ర బందు, రైల్వే రోకో, సకల జనుల సమ్మె, రాష్ట్ర సాధన, మిలియన్ మార్చ్, తదితర,కార్యక్రమాలలో 15సంవత్సరాలు ఉద్యమ ములో పాల్గొని బైండొవర్, కోర్టు కేసుల్లో పడితీవ్రకష్ట నష్టాల్లో ఉన్నామనిఏది ఏమైన కష్టానికి ఫలితం రాష్టం సాదించాం, కావునఉద్యమంలో పా ల్గొన్నందుకు ఉద్యమకారుడుగా గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, తెలంగాణ ఉద్యమ కారులకు ఉద్యమగుర్తింపు కార్డు, పెన్షన్, ఇల్లు, రవాణా, ఇన్సూరెన్స్,ఉద్యమ కారులఇంట్లో ఒక ఉద్యోగం ఇవ్వాలని,ఇతరత్రా పథ కాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు అభయ హస్తం పథకం లో మంజురు చేయాలని కోరారు2001నుండి 2014వరకు ఉద్యమంలో 15సంవత్సరాలనుండి .కష్టం పడ్డ మని తెలి పారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. బెజ్జూర్ మండలం తహసీల్దార్ కు ఫార్వార్డ్ చేశారు.

# గుర్రంపోడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొమ్ము శ్రీనివాస్ నియామకం




**గుర్రంపోడు, జూన్ 22:** :గుర్రంపోడు మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కొప్పోలు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బొమ్ము శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో పార్టీ బలోపేతానికి, నిరంతరం ప్రజల్లో ఉంటూ సేవలందించినందుకు గాను బొమ్ము శ్రీనివాస్‌కు ఈ బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు బొమ్ము శ్రీనివాస్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన టిపిసిసి అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌కు, నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులకు, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలను, నాయకులను కలుపుకుపోతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు. బొమ్ము శ్రీనివాస్ నియామకం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కొప్పోలు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడాలి: ఖమ్మం ఏసీపీ



**ఖమ్మం : జూన్ 22,** :యువత మాదకద్రవ్యాల ఉచ్చులో పడి జీవితా లను నాశనం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపి రమణమూర్తి అన్నారు. మత్తు పదార్దాల నియం త్రణపై అవగాహన కార్యక్రమం నగరంలోని స్టైమ్ పార్క్ జూనియర్ కళాశాల జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి ఉందని, యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడడం మన అందరి బాధ్యత అని అన్నారు.చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల భారిన పడతారన్నారు. మాదకద్రవ్యాలు సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని.. కఠినశిక్షలు వుంటాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్, ప్రిన్సిపాల్ శ్రీధర్ పాల్గొన్నారు. పి ఆర్ వో

# సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు విచారణ జూలై 6కు వాయిదా



**హైదరాబాద్ : జూన్ 22**
అల్లు అర్జున్ హాజరుకానందున మెమో దాఖలు చేయాలని సూచించిన కోర్టుముంబైలో మూవీ షూటింగ్‌లో ఉన్నందున వర్చువల్ విచారణకు అనుమతించాలని పిటిషన్ దాఖలు చేసిన అల్లు అర్జున్విచారణలో భాగంగా నాంపల్లి కోర్టుకు హాజరైన 12 మంది నిందితులుజూలై 6న కూడా అల్లు అర్జున్ వర్చువల్ విచారణకు హాజరవుతాడని కోర్టుకు తెలిపిన అతని తరపు న్యాయవాది

# కాంగ్రెస్ పాలనలో రైతాంగం అరిగోస ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన ప్రభుత్వం: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం జిల్లా, వైరా : జూన్ 22, :వైరా నియోజకవర్గం సమావేశం కమ్మ కల్యాణ మండపం నందు జరిగింది.సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీలు తాత మధుసూదన్,తక్కెళ్లపల్లి రవీందర్ రావు పాల్గొన్నారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ..తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని, సామాన్య ప్రజలను నట్టేట ముంచిందని బీఆర్ఎస్ పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్ గారి హయాంలో 'నాట్లకి నాట్లకి' అండగా నిలిచిన రైతుబంధును కాంగ్రెస్ ప్రభుత్వం 'ఓట్ల పండగ'గా మార్చిందని మండిపడ్డారు.వానాకాలం, యాసంగి వస్తున్నా రైతులకు పెట్టుబడి సాయం అందక అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బీమా,రైతు బంధు అటకెక్కాయి.బీఆర్ఎస్ పాలనలో రైతు చనిపోతే దశదినఖర్మ లోపే రూ. 5 లక్షల బీమా సొమ్ము అకౌంట్లలో పడేదని, కానీ నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ప్రీమియం కూడా కట్టకపోవడంతో రూ. 1400 కోట్ల ప్రీ మియం బాకీ పడిందని విమర్శించారు. రుణమాఫీని కూడా అరకొరగా చేసి రైతులను వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.యూరియా కోసం యాప్‌ల తిప్పలు..నాడు కేసీఆర్ గారి హయాంలో యూరియా బస్తాలు నేరుగా రైతులకు అందుబాటులో ఉంటే, నేడు షాపుల్లో దొరకాల్సిన యూరియాను యాప్‌లలో పెట్టారని, తీరా చూస్తే ఆ యాప్ అస్సలు పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. కల్లాల్లోనే ధాన్యం తడిసిపోయిందని పోయిన యాసంగిలో పండించిన పంటను కొనే నాథుడు లేక, కనీసం గోనె సంచులు కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం చేతులెత్తేసిందని, నెలన్నర రోజులుగా రైతులు కల్లాల్లోనే ఉంటూ వర్షానికి ధాన్యం తడిసిపోతుంటే గడగడ వణికిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు ఇస్తామన్న రూ. 2500 మహాలక్ష్మి పథకం, వృద్ధులకు ఇస్తామన్న రూ. 4000 పెన్షన్, మరియు నిరుద్యోగ భృతి వంటి ఆరు గ్యారెంటీల హామీలన్నీ అటకెక్కాయని నాయకులు దుయ్యబట్టారు. 30 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని, పైగా హైదరాబాద్‌లో భూములను అమ్ముకుంటూ కాలక్షేపం చేస్తున్నారని ఆరోపించారు.మొన్న జరిగిన వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా తీర్పును అపహాస్యం చేస్తూ, కౌన్సిల్ సమావేశంలో ఒక మహిళా కౌన్సిలర్ అడిగిన ప్రజా సమస్యల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, మున్సిపల్ చైర్మన్ ఆమెను దుర్భాషలాడటం కాంగ్రెస్ అహంకారానికి పరాకాష్ట అని దుయ్యాపట్టారు.కార్యకర్తలందరు కలిసి మెలిసి పనిచేసి బీఆర్ఎస్ జెండాను ఎగరవేయాలని కేసీఆర్ గారి ముఖ్యమంత్రిని చేసి ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## మూడు నౌకలను జాతికి అంకితం చేసిన ప్రధాని



దిల్లీ : జూన్ 22,, : మూడు నౌకలను కోల్కతాలో ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. బలమైన సముద్ర శక్తిగా ఎదిగేందుకు భారత్ చేస్తున్న ప్రయాణానికి ఈ నౌకలు మరింత ఊపునిస్తాయని అన్నారు. ఐఎన్ఎస్ దునగిరి, ఐఎన్ఎస్ సంశోధక్, ఐఎన్ఎస్ అగ్రయ్ నౌకలను పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించారు. ఐఎన్ఎస్ దునగిరిలో అధునాత స్టెల్త్ ఫ్రిగేట్ పరిజ్ఞానం ఉండగా.. ఐఎన్ఎస్ అగ్రయ్ యాంటీ సబ్ మెరైన్ వార్ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్. ఐఎన్ఎస్ సంశోధక్ సర్వే నౌక.

# డీటీఓ మృతిపై సీఎం దిగ్భ్రాంతి..

**- వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశం**




హైదరాబాద్ : జూన్ 22, :భూపాలపల్లిలో విధి నిర్వహణలో ఉన్న డీటీఓ ఎం. వెంకన్న మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసినట్లు తెలంగాణ సీఎంఓ ప్రకటన విడుదల చేసింది.వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని సీఎం హామీ ఇచ్చారు. అలాగే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి.. వెంటనే నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్ రవాణాశాఖ జాయింట్ కమిషనర్ ను ఆదేశించారు. వెంకన్న కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని తెలిపారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూరు శివారులో సోమవారం ఉదయం.. డీటీఓ వెంకన్న వాహనాలను తనిఖీ చేస్తుండగా.. బొగ్గులోడుతో వెళ్తున్న లారీ ఆయన పైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో వెంకన్న తీవ్రగాయాలతో అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదవశాత్తు లారీ దూసుకొచ్చిందా? లేక ఏదైనా కుట్ర ఉందా? అన్నకోణంలో విచారణ చేస్తున్నారు.

# మెగాస్టార్‌ను కలిసిన తెలంగాణ బీజేపీ చీఫ్..

**- స్టేట్ పాలిటిక్స్‌లో ఆసక్తికర భేటీ**
**- మెగాస్టార్ బీజేపీలో చేరబోతున్నారా?**



హైదరాబాద్ : జూన్ 22, టాలీవుడ్ అగ్ర కథానాయకుడు, మెగాస్టార్ చిరంజీవి తో భారతీయ జనతా పార్టీ చీఫ్ రామచందర్ రావు భేటీ అయ్యారు.హైదరాబాద్‌లోని చిరంజీవి నివాసంలో జరిగిన ఈ సమావేశం రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం విజయవంతంగా 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని బీజేపీ దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. మోదీ ప్రభుత్వ సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను సమాజంలోని వివిధ రంగాల ప్రముఖులకు, ప్రజలకు చేరవేసే 'మహాజన్ సంపర్క్ అభియాన్' కార్యక్రమంలో భాగంగానే ఈ భేటీ జరిగినట్లుగా తెలుస్తోంది.

ఈ భేటీలో భాగంగా ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలనా ప్రగతికి సంబంధించిన స్పెషల్ బుక్, బ్రోచర్లను చిరంజీవికి రామచందర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా దేశ ఆర్థిక పురోగతి, వివిధ రంగాల అభివృద్ధిపై ఇరు ప్రముఖుల మధ్య చర్చ సాగినట్లుగా సమాచారం. కాగా, ఇద్దరి సమావేశం పూర్తిగా మర్యాదపూర్వకమైనదని, ప్రభుత్వ విజయాలను వివరించడానికే మెగాస్టార్‌ను కలిశామని బీజేపీ వర్గాలు స్పష్టం చేశాయి.

**- మెగాస్టార్ బీజేపీలో చేరబోతున్నారా?**

మరోవైపు మెగాస్టార్ చిరంజీవి రామచందర్ రావుల భేటీ మోదీ ప్రభుత్వ విజయాలను వివరించడానికేనని బీజేపీ నేతలు చెప్తున్నప్పటికీ, రాజకీయ వర్గాల్లో మాత్రం సరికొత్త చర్చకు తెరలేచింది. గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసి, ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటూ కేవలం సినిమాలకే పరిమితమైన మెగాస్టార్ చిరంజీవి మళ్లీ యాక్టివ్ పాలిటిక్స్‌లోకి వస్తారా.. ఒకవేళ వస్తే బీజేపీలో చేరే అవకాశం ఉందా? అనే ఊహాగానాలు సోషల్ మీడియాలో జోరందుకున్నాయి. ఆయన సోదరుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉండటంతో, తాజా సమీకరణాలు చిరంజీవిని కాషాయ పార్టీ తీర్థం పుచ్చుకునేలా చేస్తాయా అని పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా చర్చ జరుగుతోంది.

## మామిడి పండ్లను తింటే బరువు పెరుగుతారా.. నిపుణులు ఏం చెబుతున్నారు..?



అందరూ ఎంతో ఇష్టపడే పండ్లల్లో మామిడిపండ్లు ఒకటి. పండ్ల రాజుగా పేరుగాంచిన మామిడి పండ్ల కోసం చాలా మంది ఏడాది పొడవునా ఎదురుచూస్తుంటారు. అయితే బరువు తగ్గాలనుకునే వారు మాత్రం మామిడి తింటే లావవుతామని భావించి వాటిని పూర్తిగా దూరం పెడుతుంటారు. కానీ నిపుణుల అభిప్రాయం ప్రకారం సమస్య మామిడి పండులో కాదు, దాన్ని తినే విధానంలోనే ఉంటుంది. సరైన పరిమాణంలో, సరైన విధంగా తీసుకుంటే మామిడి పండ్లు బరువు తగ్గే ప్రయత్నాలకు అడ్డంకి కావాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. చాలామంది మామిడిని మిల్క్‌షేక్‌లుగా తయారుచేసి, అదనంగా చక్కెర కలిపి లేదా ఆమ్‌రస్ రూపంలో తీసుకుంటారు. మరికొందరు భారీ భోజనం చేసిన తర్వాత కూడా ఎక్కువ మొత్తంలో మామిడి పండ్లు తింటారు. ఈ అలవాట్ల వల్ల మొత్తం కేలరీల వినియోగం పెరిగి బరువు పెరిగే అవకాశం ఉంటుంది. అయితే దీనికి కారణం మామిడి పండు కాకుండా, దాన్ని తీసుకునే విధానమే.ఆరోగ్యకరమైన పద్ధతిని పాటించాలి..ఆరోగ్యకరమైన పద్ధతిలో మామిడిని ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మామిడిని ముక్కలుగా కోసుకుని నేరుగా తినడం ఉత్తమం. దీనిని ప్రత్యేకమైన చిరుతిండిగా తీసుకోవాలి. చక్కెర, సిరప్‌లు లేదా తీపి పదార్థాలతో కలిపి అధిక కేలరీల డెజర్ట్‌గా మార్చకూడదు. పరిమాణ నియంత్రణ కూడా చాలా ముఖ్యం. సాధారణంగా రోజుకు ఒక మధ్యస్థ పరిమాణం ఉన్న మామిడి పండు తీసుకోవడం సరిపోతుంది. ఇలా తీసుకుంటే అధిక కేలరీలు చేరకుండా పండులోని పోషకాలను పొందవచ్చు. బరువు తగ్గడం ఒకే ఒక్క ఆహార పదార్థంపై ఆధారపడే ప్రక్రియ కాదు. మొత్తం రోజువారీ కేలరీల వినియోగం, ఆహార పరిమాణం, శారీరక చురుకుదనం, దీర్ఘకాలిక క్రమశిక్షణ వంటి అంశాలపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. కాబట్టి కేవలం మామిడిని పూర్తిగా మానేయడం వల్లే బరువు తగ్గుతామని భావించడం సరైంది కాదు.భయపడాల్సిన పనిలేదు..మామిడి పండ్లలో ఫైబర్, ఉంటాయి.

# రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ.. ఆ ప్రాజెక్టులపై చర్చ



డీల్లీ : జూన్ 22, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం రక్షణ శాఖకు చెందిన భూములను బదిలీ చేసినందుకు గాను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం ఇవాళ ఉదయం రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక రక్షణ, విమానయాన ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ అభివ ృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ. యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిసా ్తమన్నారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందున రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామని సీఎం తెలిపారు.

**- డీఆర్‌డీవో ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలి:**

ఆదిలాబాద్‌లో రానున్న భారతీయ వాయు సేన ఎయిర్‌పోర్ట్ ను భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహకరిస్తామని వెల్లడించారు. భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎంఆర్‌వో హ్యాంగర్ సౌకర్యాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇటీవల మధ్య ప్రాచ్య ఆసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అత్యంత అనుకూలమైన ప్రాంతం ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అని ఆ దిశగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డీఆర్‌డీవో/డీఆర్‌డీఎల్ ఎంచుకున్న ప్రదేశంలో వారికి సంబంధించిన కీలకమైన ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## వాట్సాప్ గ్లోబల్ సీఈవోగా కునాల్ షా..!



మెసేజింగ్ యాప్ వాట్సాప్ గ్లోబల్ సీఈవోగా భారత ఆంత్రోప్రెన్యూర్ కునాల్ షా బాధ్యతలు చేపట్టనున్నాడు. 'క్రెడ్' యాప్ వ్యవస్థాపకుడైన కునాల్‌ను తదుపరి సీఈవోగా నియమిస్తున్నట్టు సోమవారం మెటాసంస్థ ప్రకటించింది. 2019 నుంచి సేవలందిస్తున్న విల్ కథ్‌కార్ట్ వారసుడిగా కునాల్ త్వరలోనే వాట్సాప్ పగ్గాలు అందుకోనున్నాడు.ఆంత్రోప్రెన్యూర్‌గా విజయవంతమైన, సాంకేతికగ అనుభవం కలిగిన కునాల్ అసవరం వాట్సాప్ యాప్‌కి ఎంతో ఉందని మెటా భావించింది. కునాల్ టెక్నికల్ నాలెడ్జిని మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ మెచ్చుకున్నారు కూడా. అందుకే.. అన్ని విధాలా సమర్థుడైన కునాల్‌ను తదుపరి గ్లోబల్ సీఈఓగా నియమించింది.వాట్సాప్ తుదపరి నాయకుడిగా కునాల్ షా మెటాలో భాగమవ్వనున్నాడు. భారత దేశంలో ముఖ్యమైన సాంకేతిక కంపెనీగా క్రెడ్‌ను అతడు తీర్చిదిద్దాడు. సాంకేతిక నైపుణ్యం, యూజర్ల నాడీ బాగా తెలిసిన కునాల్.. ప్రపంచంలోనే పెద్దదైన మెసేజింగ్ యాప్‌ను మరింత మెరుగ్గా నడుపనున్నాడు. కునాల్‌తో కలిసి పనిచేసేందుకు.. కోట్లాది మందికి వాట్సాప్ సేవల్ని ఉత్తమంగా అందించేందుకు నేను ఎదురుచూస్తున్నా అని జుకర్ బర్గ్ పేర్కొన్నాడు. సాంకేతికపై కునాల్‌కు మెరుగైన అవగాహన ఉండడం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు వాట్సాప్ ఎంతలా ఉపయోగపడుతుంది అనే విషయంలో కునాల్‌కు ఉన్న ఆలోచనలు అతడిని తదుపరి సీఈవోగా ఎంపికయ్యేలా చేశాయి అని మెటా చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ క్రిస్ కాక్స్ వెల్లడించాడు.ప్రస్తుతానికి ప్రపంచ వ్యాప్త ంగా మూడొందల వాట్సాప్‌ను వినియోగిస్తున్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ పిలుపు

**- కేశెట్టి సంతోష్ కుమార్ టియు వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..**



ఉమ్మడి ఆదిలాబాద్ :జూఅ22,

:మన తెలంగాణ ఉద్యమకారుల వేదిక అనేది ఒక్క వ్యక్తిది కాదు... ఒక్క పార్టీది కాదు... ఒక్క వర్గానిది కాదు... తెలంగాణ సాధన కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడిది.

నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజకీయ పార్టీలకు, కులాలకు, ప్రాంతాలకు, వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా మనమందరం ఒకే లక్ష్యంతో ఒక్కతాటిపై నిలిచాం. తెలంగాణ కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, మహిళలు, రైతులు, మేధావులు, కళాకారులు ఇలా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహార దీక్షలు, మిలియన్ మార్చ్‌లు, సకల జనుల సమ్మెలు వంటి అనేక ఉద్యమ రూపాలతో ప్రభుత్వాల మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. అయితే తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన అనేక మంది ఉద్యమకారులు నేడు చరిత్ర పుటల్లోనే మిగిలిపోకుండా, వారికి సముచిత గౌరవం, గుర్తింపు, ఆత్మగౌరవ స్థానం కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆవిర్భవించింది.ఈ వేదిక ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదు. ఇది తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడి హక్కుల వేదిక. ఇది ఉద్యమకారుల ఆత్మగౌరవ వేదిక. ఇది త్యాగాలను గుర్తు చేసే వేదిక. ఇది భావితరాలకు ఉద్యమ స్ఫూర్తిని అందించే వేదిక.అందువల్ల తెలంగాణ ఉద్యమంలో ఏ రూపంలోనైనా పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడు పార్టీలు, పదవులు, కులాలు, వర్గాలు, వ్యక్తిగత భేదాలను పక్కనపెట్టి తెలంగాణ ఉద్యమకారుల వేదిక ద్వారా ముందుకు రావాలని ఉద్యమాభినందనలతో కోరుతున్నాము.అలాగే ప్రతి ఉద్యమకారుడు తమ గ్రామం, మండలం, పట్టణం, నియోజకవర్గ పరిధిలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ గుర్తించి, వారి వయస్సు, కులం, మతం, రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా మన వేదికలోకి ఆహ్వానించాలి. ఉద్యమంలో నడిచిన ప్రతి అడుగు మనదే... పోరాడిన ప్రతి వ్యక్తి మనవాడే... తెలంగాణ కోసం నిలిచిన ప్రతి గొంతు మన బలమే.ఉద్యమకారుల ఐక్యతే మన శక్తి...ఉద్యమకారుల గౌరవమే మన లక్ష్యం...ఉద్యమకారుల సంక్షేమమే మన ధ్యేయం...రండి... తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడిని ఒకే జెండా కింద, ఒకే ఆత్మగౌరవ వేదికపై ఏకం చేద్దాం.జోహార్లు తెలంగాణ అమరవీరులకు!వందనాలు తెలంగాణ ఉద్యమకారులకు!జై తెలంగాణ... జై జై తెలంగాణ!!అని కేశెట్టి సంతోష్ కుమార్ టి యు వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒకప్రకటనలో పేర్కొన్నారు

# కోహ్లీ టెస్టుల్లోకి రీఎంట్రీ ఇస్తాడా..?



స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తన టెస్ట్ క్రికెట్ రీఎంట్రీ వార్తలకు పూర్తిగా తెరదించాడు. తన వన్8 బ్రాండ్ షూ లాంచ్ ఈవెంట్‌లో హోస్ట్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. టెస్ట్ క్రికెట్‌తో తన పని అయిపోయిందని స్పష్టం చేశాడు. కోహ్లీ తన టెస్ట్ కెరీర్‌లో చేసిన మొత్తం పరుగులు 9,230 కాగా, దానికి గుర్తుగా కొత్త షూ ధరను కూడా రూ. 9,230 గానే నిర్ణయించడం విశేషం. ప్రస్తుతం కోహ్లీ దృష్టి కేవలం వన్డే ఫార్మాట్ పైనే ఉంది. విరాట్ కోహ్లీ .. ప్రపంచ క్రికెట్‌లో పరిచయం అక్కర్లేని పేరు. ఎన్నో రికార్డులు అతడి సొంతం. ఛేజ్ మాస్టర్‌గా పేరుపొందిన విరాట్ కోహ్లీ.. భారత్‌కు ఎన్నో అపురూప విజయాలు అందించాడు. ప్రపంచ క్రికెట్‌లో రికార్డులు బద్దలు కొట్టాడు. అయితే ప్రస్తుతం కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ముగింపు దశకు వచ్చింది. ఇప్పటికే టీ20, టెస్టులకు గుడ్ బై చెప్పేశాడు కోహ్లీ. కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్ 2027 కోహ్లీ కెరీర్‌లో చివరి ఈవెంట్ అయ్యే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. అయితే ఇటీవల కొన్ని వార్తలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. టెస్ట్ క్రికెట్‌కే ప్రత్యేక గుర్తింపు తెచ్చిన కింగ్.. రిటైర్మెంట్ వెనక్కి తీసుకుని మళ్లీ రీఎంట్రీ ఇస్తాడనే వార్తలు వస్తున్నాయి. అభిమానులు కూడా ఈ వార్తలు నిజం కావాలని కోరుకుంటున్నారు. అతడిలో ఇంకా క్రికెట్ ఉందని.. టెస్ట్ క్రికెట్‌కు అతడి అవసరం ఉందని పేర్కొంటున్నారు. అయితే ఇదే విషయంపై ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న కోహ్లీకి ప్రశ్న ఎదురైంది. దీనికి అతడు తనదైన శైలిలో సమాధానమిచ్చాడు. ఇటీవల కోహ్లీ స్పోర్ట్స్ బ్రాడ్ వన్8 లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్నాడు. ఈ బ్రాండ్‌లో ఓ షూ ధర రూ. 9,230గా ఉంది. టెస్ట్ క్రికెట్‌లో కోహ్లీ సాధించిన పరుగులు సైతం 9,230 కావడం గమనార్హం. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ హోస్ట్.. కోహ్లీని ఉద్దేశించి ఓ ప్రశ్న అడిగాడు. "విరాట్ మీరు ఇంకొన్ని రన్స్ చేసి.. ఆ షూ లాభాలు పెంచొచ్చు కదా" అని అడిగాడు. దీనికి కోహ్లీ "నేను తక్కువ ధరకే అమ్మేయడానికి ఇష్టపడతా. మీరు ఏదైతే అడుగుతున్నారో దానితో.. (టెస్ట్ క్రికెట్‌ను ఉద్దేశిస్తూ.. ) నా పని అయిపోయింది. థాంక్యూ" అని విరాట్ కోహ్లీ సమాధానమిచ్చాడు. కోహ్లీ సమాధానంతో అతడు మళ్లీ టెస్ట్ క్రికెట్‌లో ఆడబోడనే విషయం స్పష్టమైంది. కోహ్లీ.. త్వరలో ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో బరిలోకి దిగే అవకాశం ఉంది.

# బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పు చేయాలి

## • భారత బ్యాటింగ్ దిగ్గజం మిథాలీ రాజ్ సూచన

ఆదివారం ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో దక్షిణాఫ్రికాతో జరిగిన ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లో భారత జట్టు 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ ఓటమిపై భారత బ్యాటింగ్ దిగ్గజం మిథాలీ రాజ్ స్పందిస్తూ.. టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో ఒక చిన్న మార్పు చేయాలని సూచించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను 5వ స్థానానికి బదులుగా 4వ స్థానంలో బ్యాటింగ్‌కు పంపించాలని, అలాగే జెమిమా రోడ్రిగ్స్‌ను 5వ స్థానంలో ఆడించాలని ఆమె ప్రతిపాదించారు. ఈ మ్యాచ్‌లో గెలిచి ఉంటే భారత్ గ్రూప్-ఎ పట్టికలో అగ్రస్థానానికి చేరుకుని, సెమీఫైనల్ అవకాశాలను మరింత మెరుగుపరుచుకునేదని, కానీ ఈ ఓటమితో ఇకపై టోర్నమెంట్‌లో భారత్‌కు తప్పులు చేసే అవకాశం లేదని మిథాలీ పేర్కొన్నారు. మిథాలీ రాజ్ మాట్లాడుతూ--- "భారత్‌కు ఇది నిరాశాజనకమైన మ్యాచ్. ఈ మ్యాచ్ గెలిచి ఉంటే పట్టికలో అగ్రస్థానంలో నిలిచేవారు. కానీ ఇప్పుడు సెమీస్‌కు చేరాలంటే ఆస్ట్రేలియాపై ఖచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి వచ్చింది. బ్యాటింగ్ ఆర్డర్ పరంగా చూస్తే, హర్మన్‌ప్రీత్ కౌర్ 5వ స్థానంలో అంత లేట్‌గా బ్యాటింగ్‌కు రావడం మనం తరచుగా చూడలేదు. కాబట్టి ఆమె 4వ స్థానంలో, జెమిమా 5వ స్థానంలో



వస్తే బాగుంటుంది. జెమిమా గతంలో 5వ స్థానంలో ఆడి చాలా పరుగులు చేసింది. ఆమె క్రీజులోకి వచ్చే సమయానికి స్పిన్నర్లు బౌలింగ్ చేసే అవకాశం ఉంటుంది. స్పిన్‌ను ఆడటం జెమిమా బలం. ఆమె క్రీజు వెలుపలికి వచ్చి ఆడటంతో పాటు స్కూప్స్, స్వీప్ షాట్లు బాగా ఆడుతుంది. హర్మన్‌ప్రీత్ ముందుగా వచ్చి, ఆ తర్వాత జెమిమా వస్తే ఆమెకు ఫామ్‌లోకి రావడానికి, మంచి రిథమ్ అందుకోవడానికి సహాయపడుతుంది" అని అన్నారు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 158 పరుగుల పోటీతత్వ స్కోరు సాధించి మ్యాచ్‌పై పట్టు సాధించినట్లే కనిపించింది. అయితే దక్షిణాఫ్రికా బ్యాటర్ మరిజానే కాప్ కేవలం 45 బంతుల్లోనే 81 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి, చివరి ఓవర్లో తన జట్టును గెలిపించింది. ఈ టోర్నమెంట్‌లో భారత్‌కు ఇది మొదటి ఓటమి. దీంతో నాకౌట్ దశకు వెళ్లే మార్గం క్లిష్టంగా మారింది. మ్యాచ్ ఓడిపోయినప్పటికీ, యువ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీ చరణి ప్రదర్శనను మిథాలీ రాజ్ ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ చరణి ఒకే ఓవర్లో రెండు కీలక వికెట్లు తీసి దక్షిణాఫ్రికాను 25/2 స్కోరు వద్ద దెబ్బతీసి భారత్‌ను తిరిగి మ్యాచ్‌లోకి తెచ్చింది. శ్రీ చరణి గురించి మిథాలీ మాట్లాడుతూ--- "శ్రీ చరణి త్వరగా నేర్చుకునే ఆటగాడు. ఇంగ్లండ్ వాతావరణంలోనే ఆమె అరంగేట్రం చేసింది కాబట్టి ఇక్కడి పరిస్థితులపై ఆమెకు అవగాహన ఉంది. పిచ్ నుండి స్పిన్నర్లకు పెద్దగా సహకారం లేకపోయినప్పటికీ, ఆమె స్థిరంగా స్టంప్స్‌ను లక్ష్యంగా చేసుకుని బౌలింగ్ చేసింది. వేగాన్ని, లెంగ్త్‌ను మారుస్తూ తనకు కావాల్సిన ఫీల్డింగ్‌ను సెట్ చేసుకుంది. రెండో స్పెల్‌లోనూ ఆమె చాలా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పరుగులను నియంత్రించింది" అని కొనియాడారు. రెండు క్యాచ్‌లు డ్రాప్ అవ్వడం, కాప్ అద్భుత బ్యాటింగ్ కారణంగా భారత్ మ్యాచ్‌ను కాపాడుకోలేకపోయింది.

# ఫిఫా వరల్డ్‌కప్‌లో చరిత్ర సృష్టించిన ఈజిప్ట్

## - న్యూజిలాండ్‌పై ఈజిప్ట్ 1-3 తేడాతో విజయం



2026 ఫిఫా వరల్డ్‌కప్‌లో ఈజిప్ట్ చరిత్ర సృష్టించింది. వరల్డ్‌కప్‌లోనే తొలి విజయం నమోదు చేసింది. తాజాగా గ్రూప్ జీలో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈజిప్ట్ 1-3 తేడాతో విజయం సాధించింది. ఫలితంగా ఫిఫా హిస్టరీలోనే తొలిసారి గెలుపు రుచి చూసింది. దీంతో ఈజిప్ట్ అభిమానుల సంబరాలకు హద్దుల్లేకుండా పోయాయి. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో ఈజిప్ట్ 1934లో ఎంట్రీ ఇచ్చింది. అప్పట్నుంచి 92 ఏళ్లు గడిచినా ఈ మ్యాచ్‌కు ముందు ఒక్క విజయం కూడాసాధించలేదు. కానీ తాజా మ్యాచ్‌లో జికో, సలాహ్, ట్రెజెగెట్ అద్భుతమైన రీతిలో గోల్స్ సాధించడంతో ఫిఫాలో తొలి విజయం అందుకోగలిగింది. ఇది ఈజిప్ట్ ఫుట్‌బాల్ చరిత్రలో నిలిచిపోనుంది! వాంకోవర్‌లోని దీజ ప్లేస్ గ్రౌండ్‌లో న్యూజిలాండ్‌ను ఈజిప్ట్ ఢీ కొట్టింది. అయితే ఈజిప్ట్ కంటే మెరుగైన న్యూజిలాండ్ జట్టు ఆటను దూకుడుగానే ప్రారంభించింది. ఆరంభంలోనే కివీస్ ప్లేయర్లు సర్‌ప్రీత్ సింగ్, ఎలిజా జస్ట్ గోల్స్ చేసేందుకు ప్రయత్నించినా ఈజిప్ట్ అడ్డుకుంది. అయితే 15వ నిమిషంలో కార్నర్ నుంచి వచ్చిన బంతిని ఫిన్ సుర్మాన్ బుల్లెట్ వేగంతో గోల్ చేసి న్యూజిలాండ్‌ను ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. దీనికి ఈజిప్ట్ కూడా గట్టిగానే బదులిచ్చింది. స్కోరును సమం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. అయితే ఫస్టాఫ్ ముగిసే ముగింట సలాహ్, ఇమామ్ అషూర్ ఇద్దరూ గోల్ చేసేందుకు దగ్గరగా వచ్చారు. కానీ న్యూజిలాండ్ అడ్డుకోవడంతో 1-0తో ఈజిప్ట్ వెనుజంలో తొలి భాగం ముగించింది. అయితే సెంకడ్ హాఫ్‌లో ఈజిప్ట్ అద్భుతంగా పోరాడింది. ఆట ప్రారంభమైన కొద్ది సేపటికే న్యూజిలాండ్ మరో గోల్‌కు దగ్గరగా వెళ్లింది. కాలమ్ మెక్‌కోవాట్ తలతో కొట్టిన బంతిని, ఈజిప్ట్ గోల్ కీపర్ మోస్తఫా షోబీర్ అద్భుతంగా అడ్డుకున్నాడు. అనంతరం ఈజిప్ట్ ఆటగాడు జీకో ఫ్రీ హెడర్ (58వ నిమిషం) గోల్ కొట్టి స్కోర్లను సమం చేశాడు. ఆ తర్వాత తొమ్మిది నిమిషాలకే సలాహ్ (67వ ని) బంతిని నెట్‌లోకి పంపించి ఈజిప్ట్‌కు ఆధిక్యం అందించాడు. దీంతో ఈజిప్ట్ సంబరాల్లో మునిగిపోయింది. ఈ లీడ్‌ను అలాగే కాపాడుకుంటూ ఈజిప్ట్ మ్యాచ్ ఎండింగ్ దాకా తీసుకెళ్లింది. ఆట ముగియడానికి ఎనిమిది నిమిషాలు ఉండగా ఈజిప్ట్ తరఫున ట్రెజెగెట్ (82 వ ని) మూడో గోల్ చేసి విజయాన్ని జట్టుకు విజయం ఖరారు చేశాడు. దీంతో ఈజిప్ట్ సంబరాల్లో మునిగిపోయింది. తాజా విజయంతో ఈజిప్ట్ గ్రూప్ జీ పాయింట్ల పట్టికలో టాప్‌లోకి దూసుకెళ్లింది. దీంతో నాకౌట్ దశకు చేరువైంది. రెండు మ్యాచ్‌ల్లో ఒక డ్రా, ఒక గెలుపుతో ఈజిప్ట్ ఖాతాలో ప్రస్తుతం నాలుగు పాయింట్లు ఉన్నాయి. మరోవైపు ఈ ఓటమితో నాలుగో స్థానంలో (1 పాయింట్) ఉంది. ఇరాన్ రెండో (2 పాయింట్లు), బెల్జియం (2 పాయింట్లు)మూడో ప్లేస్‌లో ఉన్నాయి. అలాగే సోమవారం జరిగిన ఉరుగ్వే- కేప్ వెర్డే మ్యాచ్ 2-2తో డ్రాగా ముగిసింది. ఈ ఫిఫాలో తొలిసారి ఆడుతున్న కేప్ వెర్డే వరుసగా రెండో మ్యాచ్‌లోనూ అద్భుత ప్రదర్శనతో ఆశ్చర్యానికి గురిచేసింది. గత వారం టోర్నమెంట్ ఫేవరెట్ స్పెయిన్‌కు షాకిచ్చిన ఈ పసికూన, తాజాగా రెండుసార్లు ప్రపంచ కప్ విజేత ఉరుగ్వేపై కూడా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చింది. ఫస్టాఫ్‌లో ఉరుగ్వే రెండు గోల్స్, కేప్ వెర్డే ఒక గోల్ సాధించాయి. ఆ జట్టు తరఫున అరాజ్జో (44వ), అగస్టిన్ కానోబియో (45౦6 వ) నిమిషంలో, కేప్ వెర్డే (21 వ) గోల్స్ సాధించారు. దీంతో తొలి అర్ధ భాగం లో ఉరుగ్వే 2-1తో లీడ్‌లో నిలిచింది. సెకండాఫ్‌లో కేప్ వెర్డే పుంజుకున్న తీరు అద్భుతం. ఆ జట్టు హీలియో వరేలా (61 వ) నిమిషంలో గోల్ సాధించి స్కోర్లను సమం చేసింది. ఆ తర్వాత ఏ జట్టు గోల్ చేయకపోవడంతో మ్యాచ్ డ్రా అయ్యింది. ఈ



# నెయ్‌మార్ రీఎంట్రీ ఖాయం..!

ఫిఫా వరల్డ్ కప్ 2026 లో సరికొత్త డ్రామా స్టార్ట్ అయింది. బ్రెజిల్ సూపర్‌స్టార్ నెయ్‌మార్ జూనియర్ ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించే ఒక బిగ్ అప్‌డేట్ . నార్త్ అమెరికాలో జరుగుతున్న ఈ మెగా టోర్నమెంట్‌లో కాఫ్ ఇంజరీ వల్ల ఫస్ట్ రెండు గ్రూప్ మ్యాచులకు దూరమైన నెయ్‌మార్, ఇప్పుడు కంప్లీట్ ఫిట్‌నెస్ సాధించి గ్రౌండ్ లోకి అడుగుపెట్టాడు. ఆదివారం తను ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్న పిక్చర్స్ ను ఎక్స్ లో షేర్ చేస్తూ.. "థాంక్యూ గాడ్, నేను చాలా హ్యాపీగా ఉన్నా!!" అంటూ ఎమోషనల్ క్యాప్షన్ పెట్టాడు. స్కాట్లాండ్‌తో బుధవారం జరగబోయే డిసైడింగ్ గ్రూప్-జ మ్యాచ్ లో నెయ్‌మార్ ఆడటం దాదాపు ఖాయమనే హింట్ ఈ పోస్ట్ ద్వారా క్లియర్ గా అర్థమవుతోంది. నెయ్‌మార్ లేనప్పటికీ బ్రెజిల్ టీమ్ ఫస్ట్ మ్యాచ్ లో మొరాకోతో 1-1 తో డ్రా చేసుకుని, ఆ తర్వాత హైతీని 3-0 తో ఓడించి గ్రూప్-జ లో టాప్ పొజిషన్ కు చేరింది.

# క్రికెట్ ఇప్పుడు వ్యాపారమైంది..

## • క్రిస్ గేల్‌కు కీరన్ పోలార్డ్ క్షమాపణలు



వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్, యూనివర్స్ బాస్ క్రిస్ గేల్‌కు ఆ జట్టు మాజీ ఆల్‌రౌండర్ కీరన్ పోలార్డ్ క్షమాపణలు చెప్పాడు. క్రిస్ గేల్‌కు చెందిన 12 ఏళ్ల అరుదైన రికార్డ్‌ను కీరన్ పోలార్డ్ తాజాగా బద్దలు కొట్టాడు. టీ20 క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ వరల్డ్ రికార్డ్‌తో యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్‌కు కీరన్ పోలార్డ్ క్షమాపణలు తెలియజేశాడు. అమెరికా వేదికగా జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ 2026 సిరీస్‌లో వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఎంఐ న్యూయార్క్ తరఫున ఆడిన పొలార్డ్ 56 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో 81 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద.. క్రిస్ గేల్ ఆల్‌టైమ్ రికార్డ్‌ను అధిగమించాడు. 39 ఏళ్ల పొలార్డ్ ఇప్పటి వరకు 736 టీ20 మ్యాచ్‌లు ఆడి..14582 పరుగులు చేశాడు. 14,562 పరగులతో గేల్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ చారిత్రాత్మక రికార్డ్ అనంతరం మాట్లాడిన పోలార్డ్.. ఆసక్తిర వ్యాఖ్యలు చేశాడు. 'మేం ఎల్లప్పుడూ ఆదర్శంగా భావించే క్రిస్ గేల్ రికార్డ్‌ను బద్దలు కొట్టడం చాలా ప్రత్యేకమైనది. యూనివర్స్ బాస్.. నన్ను క్షమించండి. మనమిద్దం ఇప్పుడు అగ్రస్థానంలో ఉన్నాం. ఆరు లేదా ఏడో స్థానంలో బ్యాటింగ్ చేయడం చాలా కష్టం. చాలా మంది అప్‌ది ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయాలనుకుంటారు. ఎవరో ఒకరు లోయర్ ఆర్డర్‌లో వచ్చి మ్యాచ్‌ను ముగించే కష్టమైన పనిని చేయాల్సి ఉంటుంది. నేను ఆ బాధ్యతను సవాల్‌గా స్వీకరించాను. టెక్నాలజీలానే క్రికెట్ కూడా మారుతోంది. క్రికెట్ ఇప్పుడు కేవలం ఒక ఆట మాత్రమే కాదు. అదొక వ్యాపారం. మమ్మల్ని విమర్శించిన వారందరూ ఇప్పుడు మౌనంగా మా విజయాలను ఆస్వాదిస్తారని ఆశిస్తున్నా'అని కీరన్ పోలార్డ్ చెప్పుకొచ్చాడు. పొలార్డ్, గేల్, బ్రావో వంటి ఆటగాళ్లు అంతర్జాతీయ మ్యాచ్‌ల కంటే ఫ్రాంచైజీ లీగ్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారని పలువురు మాజీ క్రికెటర్లు వారిపై అప్పట్లో విమర్శలు గుప్పించారు.

# నా గురించి జనాలకు తెలియదు: వైభవ్ సూర్యవంశీ

తాను 50 ఓవర్ల క్రికెట్‌ను చాలా ఆడానని, ఆ విషయం జనాలకు తెలియదని టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ అన్నాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలమైనా తనపై ఎలాంటి ఒత్తిడి లేదని స్పష్టం చేశాడు. శ్రీలంక గడ్డపై ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన ఫైనల్లో వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 11 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించి ప్రపంచ రికార్డ్‌ను నమోదు చేశాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో ఇదే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ . శ్రీలంక ఆటగాడు కుశాల్య వీర రత్నే(12 బంతులు) 20 ఏళ్ల ముందు నెలకొల్పిన రికార్డ్‌ను వైభవ్ తాజా ఇన్నింగ్స్‌తో బద్దలు కొట్టాడు. ఈ సంచలన ప్రదర్శనతో భారత్-ఏ 66 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత్-ఏ విజయంలో కీలక పాత్ర పోషించిన వైభవ్ సూర్యవంశీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా మాట్లాడిన వైభవ్ సూర్యవంశీ తనపై వచ్చిన విమర్శలపై స్పందించాడు. అలాగే ఈ సిరీస్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నట్లు వెల్లడించాడు. 'రికార్డ్ గురించి నాకు తెలియదు. దాని గురించి ఆలోచించ లేదు. నా ప్రణాళికలను మాత్రమే అమలు



చేశా. తొలి 10 ఓవర్లలో ఎలా ఆడాలనుకున్నానో అదే చేసి చూపించా. నాపై ఎలాంటి ఒత్తిడి లేదు. ఈ సిరీస్ ఆరంభంలో నేను అనుకున్న విధంగా ఆడలేదు. కోచ్‌లతో మాట్లాడి.. రిథమ్‌ను అందుకొన్నా. నా తప్పిదాలను సరిదిద్దుకున్నా. నేను 50 ఓవర్ల క్రికెట్ చాలా ఆడా. ఆ విషయం ప్రజలకు తెలియదు. విభిన్న పరిస్థితుల్లో ఎదురయ్యే సవాళ్లను తీసుకోవడం ఇష్టపడతా. ఇప్పుడు ఫైనల్లో మంచి ఇన్నింగ్స్ ఆడటం బాగుంది.'అని వైభవ్ సూర్యవంశీ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 377 పరుగుల భారీ స్కోర్ చేసింది. వైభవ్ సూర్యవంశీ(29 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్స్‌లతో 94) తృటిలో శతకం చేజారగా.. తిలక్ వర్మ(90 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 67) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. శ్రీలంక-ఏ బౌలర్లలో మహమ్మద్ షిరాజ్, సహన్ అరాచిగే, దులజ్ సముదితా తలో వికెట్ తీయగా.. కుగతాన్ మతులన్, రవిందు ఫెర్నాండో, వానుజ సాహన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం శ్రీలంక-ఏ 47.1 ఓవరల్లో 311 పరుగులకు ఆలౌటైంది. భారత్-ఏ బౌలర్లలో యశ్ ఠాకూర్(3/45), విప్రజ్ నిగమ్(3/60) మూడేసి వికెట్లు తీయగా.. అశోక్ శర్మ,తిలక్ వర్మ చెరో వికెట్ తీసారు. అనుకూల్ రాయ్(2/42) రెండు వికెట్లు దక్కాయి.


మంగళవారం, జూన్ 23, 2026 | పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# నా కెరీర్‌కు థియేటరే పునాది.. : విజయ్ దేవరకొండ

ప్రముఖ టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ తన నటన ప్రస్థానం గురించి, కెరీర్ తొలినాళ్లలోని అనుభవాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నటనపై తనలో ఆసక్తిని పెంచడంలో, తనను తాను నటుడిగా తీర్చిదిద్దుకోవడంలో థియేటర్ (రంగస్థలం) కీలక పాత్ర పోషించిందని ఆయన వెల్లడించారు. తన కెరీర్‌కు థియేటర్ అనుభవమే బలమైన పునాది వేసిందని స్పష్టం చేశారు.

తన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ విజయ్ మాట్లాడుతూ.. "కెరీర్ ప్రారంభంలో ఫలానా ప్రాజెక్ట్ చేయాలని ఎంచుకునే అవకాశం నాకు లేదు. ఏ పని దొరికినా, ఏ వేదిక దొరికినా దాన్ని సద్వినియోగం చేసుకోవాలనే తపన మాత్రమే ఉండేది. నా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, నా ప్రతిభను ప్రజలకు చూపించడానికి ఏదో ఒక అవకాశం కావాలి అనుకునేవాడిని" అని వివరించారు.

చిన్న వయసులోనే తనలోని శక్తిని సరైన మార్గంలో పెట్టేందుకు రంగస్థలం ఎంతగానో దోహదపడిందని విజయ్ తెలిపారు. నటుడిగా, వ్యక్తిగా తనను తీర్చిదిద్దడంలో థియేటర్ పాత్ర ఎంతో ఉందని అన్నారు. థియేటర్ మనలోని బంధనాలను తెంచి, మనకు స్వేచ్ఛను ఇస్తుందని, నటుడిగా పూర్తిగా విముక్తి కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇక, విజయ్ కెరీర్ విషయానికొస్తే.. ప్రస్తుతం ఆయన పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తన భార్య, నటి రష్మిక మందన్నతో కలిసి 'రణబాలి' అనే పీరియాడిక్ డ్రామాలో నటిస్తున్నారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న మూడో చిత్రమిది. వివాహం తర్వాత వీరిద్దరూ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనుండటం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. 1850ల నాటి వాస్తవ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. చరిత్ర పుస్తకాల్లోకి ఎక్కని, బ్రిటిష్ వారు తప్పుగా చిత్రీకరించారని ఆరోపణలున్న కొన్ని ఘటనలను ఈ సినిమా వెలుగులోకి తీసుకురానుందని సమాచారం. ఈ చిత్రంతో పాటు 'రౌడీ జనార్దన', 'ఎఐ × శౌర్యువ్ (వర్కింగ్ టైటిల్)' అనే మరో రెండు ప్రాజెక్టులు కూడా విజయ్ చేతిలో ఉన్నాయి.



# బాలకృష్ణ- కొరటాల కాంబో

## 25న షూటింగ్ ప్రారంభానికి ముహూర్తం



బాలకృష్ణ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఎన్‌బికె 112'గా ప్రచారంలో ఉంది. ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. తాజాగా ఆ వివరాలను చిత్రబృందం పంచుకుంది. జూన్ 25న వెంకటపాలెంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ సినిమా ప్రారంభోత్సవం జరగనుంది. ముఖ్య అతిథులుగా మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేశ్ హాజరు కానున్నారు. మే నెలలో ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. 'అధికారానికి ఉద్దేశం తోడైతే.. అది ఉద్యమంగా మారుతుంది' అనే పవర్‌ఫుల్ కొటేషన్‌తో టీమ్ దీనిపై అంచనాలు పెంచేసింది. కొరటాల శివ మార్కు సామాజిక సందేశంతో పక్కా మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బాలయ్య.. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. 'వీరసింహారెడ్డి' తర్వాత బాలకృష్ణ – గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. కాజల్ కథానాయికగా నటిస్తుండగా.. మంచు మనోజ్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. ఈ రెండు సినిమాలను బాలకృష్ణ ఒకేసారి పూర్తి చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

---------------



# ప్రేక్షకుల దృక్కోణం మారింది

## అందుకే జాగ్రత్తలు తీసుకుంటున్నా: సాయిదుర్గా తేజ్

సాయి దుర్గా తేజ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. రోహిత్.కె.పి దర్శకత్వంలో రానుంది. ఈ సినిమా విడుదల ఆలస్యం కావడంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. తాజాగా ఈ ఆలస్యంపై సాయి దుర్గా తేజ్ స్పందించారు. సినిమాల ఎంపికలో తాను ఎందుకు ఇంత సమయం అవసరమవుతోందో వివరించారు. ప్రస్తుతం ప్రేక్షకులు ఓటీటీల్లో ఎన్నో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు వీక్షిస్తున్నట్లు తెలిపారు. అన్ని జానర్‌లలోని కంటెంట్ గురించి ఎన్నో విషయాలు నేర్చుకుంటున్నట్లు చెప్పారు. ప్రేక్షకుల ఆలోచనల్లో మార్పు వచ్చిందని అందుకే తన సినిమాల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాళ్లను మెప్పించాలంటే కథల ఎంపికలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించక తప్పదన్నారు. అందుకే కాస్త సమయం పడుతోందని స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం తన సర్వస్వం ధారపోస్తూ... శాయశక్తులా శ్రమిస్తున్నట్లు గతంలో సాయి దుర్గా తేజ్ తెలిపారు. దర్శకుడు రోహిత్ విజన్ అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. మంచి బృందంతో కలిసి చేస్తున్న ఈ సినిమా తన కెరీర్‌లో ఒక అద్భుతంలా నిలిచిపోతుందని చెప్పారు.

# చీరకట్టులో కూడా గ్లామర్ కి సరికొత్త నిర్వచనం..



సినిమా తెరపై అందాలు ఆరబోయడంలో తన తర్వాతే ఎవరైనా అనే రేంజ్ లో గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. 1996 ఆగస్టు 5 కర్ణాటక రాష్ట్రం హసన్ జిల్లాలోని తుమకూరులో జన్మించింది. అక్కడే బిషప్ సార్గెంట్ స్కూల్లో స్కూల్ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన ఈమె.. ఆ తర్వాత జ్యోతి నివాస్ కాలేజీలో ప్రీ ఇన్ కోసం బెంగళూరుకి వెళ్ళింది. ఫ్రీ స్టైల్ , బెల్లీ, వెస్ట్రన్ తో సహా వివిధ నృత్య రూపాలలో శిక్షణ కూడా అందుకున్న ఈమె.. క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగళూరు పోటీ కోసం ఆడిషన్ కూడా చేయబడింది. అంతేకాదు 2014లో మిస్ ఫ్రెష్ ఫేస్ పోటీలలో రన్నరప్ గా నిలిచి అందరిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ పోటీలలో రన్నరప్ గా నిలిచిన తరువాతే దర్శకుడు మహేష్ బాబు ఈమెను గుర్తించి.. ఈమెకు సినిమాలలో అవకాశాన్ని కల్పించారు. అలా 2016 లో వచ్చిన క్రేజీ బాయ్ అనే చిత్రం ద్వారా కన్నడ సినీ పరిశ్రమకు పరిచయం అయింది. 2016 నుండి సుమారుగా 2022 వరకు కన్నడలోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించిన ఆషిక తొలిసారి పట్టతు అరసన్ అనే తమిళ చిత్రం ద్వారా తన నటన జీవితాన్ని విస్తరించుకుంది. తెలుగులో 2023లో కళ్యాణ్ రామ్ హీరోగా, రాజేంద్రరెడ్డి దర్శకత్వంలో వచ్చిన అమిగోస్ అనే చిత్రం ద్వారా తొలిసారి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఇక ఈ సినిమా తర్వాత నాగార్జున, అల్లరి నరేష్ , రాజ్ తరుణ్ కలయికలో వచ్చిన నా సామిరంగా అనే సినిమాలో వరమహాలక్ష్మి అలియాస్ వరాలు పాత్రతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ రెండు తెలుగు చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె ఈ ఏడాది భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో గ్లామర్ డోస్ దట్టించి మరీ నటించింది. ఇక ఈ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంటుంది అనుకున్నారు.

# పవన్‌తో దర్శకుడు మెహర్ రమేశ్ భేటీ

## కూతురు పెళ్లికి రావాలంటూ ఆహ్వానం



దర్శకుడు మెహర్ రమేశ్.. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిశారు. త్వరలో జరగనున్న తన కుమార్తె వివాహానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్న దర్శకుడు.. ఎన్నేళ్లయినా పవన్‌తో తన బంధం శాశ్వతమని పేర్కొన్నారు. కొన్నేళ్ల క్రితం విజయవాడలో జరిగిన నా పెళ్లికి పవన్ వచ్చి నన్ను ఆశీర్వదించారు. ఈరోజు నేను విజయవాడ వచ్చి నా కుమార్తె పెళ్లికి పవన్‌ను ఆహ్వానించాను. ఇది నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. కాలం మారుతుంది.. తరాలు మారతాయి.. కానీ మా సోదర బంధం శాశ్వతం' అంటూ పంచుకున్న ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఏపీ రాష్ట్ర ఫిల్మ్, టీవీ, థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా ఇటీవల ఏపీ ప్రభుత్వం మెహర్ రమేశ్‌ను నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మెహర్ రమేశ్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# అనిల్ రావిపూడి మూవీలో ఛాన్స్ అంటూ ప్రకటనలు

## అవన్నీ ఫేక్..నమ్మొద్దంటూ ప్రకటన విడుదల

ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీలోక్రేజ్ ఉన్న దర్శకుల్లో అనిల్ రావిపూడి ఒకరు. ఆయన మూవీలో నటించేందుకు ఎంతో మంది ఆసక్తి చూపుతారు. దీన్నే అదనుగా తీసుకుని కొంతమంది సరికొత్త మోసానికి తెరలేపారు. ఈ విషయం కాస్తా చిత్ర నిర్మాణ సంస్థ దృష్టికి వెళ్లడంతో అవన్నీ ఫేక్ అంటూ ప్రకటన ఇవ్వాల్సి వచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. వెంకటేశ్, కల్యాణ్‌రామ్ కథానాయకులుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ మూవీ రూపొందుతున్నది. కీర్తి సురేశ్, కృతిశెట్టి కథానాయికలు. ఇటీవల పూజా కార్యక్రమాలతో ఈ మూవీ మొదలైంది. అంతేకాదు, 'రాయల సీమ నేపథ్యం' అంటూ ప్రచారాన్ని కూడా అనిల్ రావిపూడి వినూత్నంగా ప్రారంభించారు. ఈ క్రమంలో ఇందులో నటించే అవకాశం ఇప్పిస్తామంటూ కొంతమంది సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటనలు ఇవ్వడం మొదలు పెట్టారు. దీంతో అవన్నీ ఫేక్ అంటూ నిర్మాణ సంస్థ ÷న్ స్క్రీన్స్ తెలిపింది. మా సినిమా పేరుతో ఒక నకిలీ కాస్టింగ్ కాల్ సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఆ కాస్టింగ్ కాల్‌కు, మా చిత్ర బృందానికి ఎలాంటి సంబంధం లేదు. దయచేసి అలాంటి మోసపూరిత ప్రకటనలను నమ్మొద్దు. మా సినిమా తరఫున కాస్టింగ్ పేరుతో సంప్రదిస్తున్న వ్యక్తులకు మీ వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పత్రాలు లేదా డబ్బు ఇవ్వవద్దని విజ్ఞప్తి. మా చిత్రానికి సంబంధించిన ఏవైనా అధికారిక కాస్టింగ్ ప్రకటనలు ఉంటే, అవి కేవలం మా అధికారిక, ధ్రువీకరించిన సోషల్ మీడియా ఖాతాల ద్వారానే ప్రకటిస్తాం. జాగ్రత్తగా ఉండండి. మోసగాళ్ల వలలో పడొద్దని హెచ్చరించారు.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com